సఫారీలకు డచ్ షాక్

- నెదర్లాండ్స్ చేతిలో 38 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

6

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 78 | విజయవాడ, బుధవారం 18 అక్టోబర్ 2023 | 6 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Wednesday 18 October 2023 | Rs

జాయింట్ సబ్‌రిజిస్ట్రార్లుగా విలేజ్ వార్డు సెక్రటరీలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో విలేజ్ వార్డు సెక్రటరీలకు జాయింట్ సబ్‌రిజిస్ట్రార్లుగా బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. రిజిస్ట్రేషన్ చట్టం 1908 సెక్షన్ 6 ప్రకారం నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్ రెడ్డి మంగళవారం గెజిట్ జారీ చేశారు. వెంటనే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయని ఇందులో పేర్కొన్నారు. పంచాయితీ కార్యదర్శులు, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులుగా పని చేస్తున్న వారికి ఈ అవకాశం కల్పించారు. వీరికి రిజిస్ట్రేషన్ సమయంలో డిజిటల్ అసిస్టెంట్లు సహకరించాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,526 మందికి ఈ బాధ్యతలు అప్పగించారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్‌తో పురస్కార గ్రహీతలు

పురస్కార తారలకు రాష్ట్రపతి సత్కారం

- అట్టహాసంగా 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం

న్యూఢిల్లీ : 69వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం రాష్ట్రపతి భవన్‌లో మంగళవారం అట్టహాసంగా జరిగింది. 2021 ఏడాదికి గాను జాతీయ ఉత్తమ నటుడి అవార్డును అల్లు అర్జున్ 'పుష్ప' సినిమాకు అందుకున్నారు. ఉత్తమ తెలుగు చిత్రంగా నిలిచిన 'ఉప్పెన' చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా, నిర్మాతలు నవీన యెర్నేని, యలమంచిలి రవిశంకర్, దర్శకుడు రాజమౌళి, సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్, నిర్మాత అభిషేక్ అగర్వాల్ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతులమీదుగా జాతీయ పురస్కారాల్ని అందుకున్నారు. దాదాసాహెబ్ పాల్కే జీవితకాల సాఫల్య పురస్కారానికి వహిదా రెహమాన్ రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డు అందుకున్న తర్వాత అల్లు అర్జున్ మాట్లాడుతూ.. తొలిసారి జాతీయ అవార్డ్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కమర్షియల్ చిత్రానికి (పుష్ప) జాతీయ అవార్డు రావడమనేది డబుల్ అచీవ్‌మెంట్ అని పేర్కొన్నారు. ఆగస్టులో జాతీయ పురస్కారాల్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్, కేంద్ర సమాచార, ప్రసార సహాయ మంత్రి ఎల్.మురుగన్ పాల్గొన్నారు.

రాష్ట్రపతి నుంచి దాదాసాహెబ్ పాల్కే పురస్కారం అందుకుంటున్న వహీదా రెహ్మాన్

నవంబరు 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నవంబరు 15న ప్రజారక్షణ భేరి బహిరంగ సభ విజయవాడలో జరగనుందని, ఈ సభకు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతారని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నవంబరు 7న జరగాల్సిన బహిరంగ సభ అనివార్య కారణాల వల్ల నవంబరు 15కు వాయిదా పడిందని పేర్కొన్నారు. అక్టోబరు 3వ వారంలో రాష్ట్రంలోని మూడు ప్రాంతాల నుండి బయలుదేరాల్సిన మూడు జాతాలు షెడ్యూలు మారిందని, అక్టోబరు 30న గిరిజన ప్రాంతాలను కలుపుతూ బయలుదేరే జాతా సీతంపేటలో ప్రారంభమవుతుందని తెలిపారు. అదే రోజున కర్నూలు జిల్లా ఆదోనిలో మరోజాతా రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, పల్నాడు తదితర వెనుకబడిన ప్రాంతాలను కలుపుతూ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

నవంబరు 2న ఉత్తరాంధ్ర పారిశ్రామిక ప్రాంతాలను కలుపుతూ 3వ జాతా శ్రీకాకుళం జిల్లా మందసలో ప్రారంభమవుతుందని వివరించారు. ఈ మూడు జాతాల ముగింపు సందర్భంగా నవంబరు 15న విజయవాడలో బసవపున్నయ్య స్టేడియంలో భారీ బహిరంగ సభ జరగనుందని వివరించారు. అసమానతలు లేని అభివృద్ధి కోసం జరిగే ప్రజారక్షణ భేరి జాతాలు, బహిరంగ సభకు ప్రజలు పెద్దయెత్తున తరలి రావాలని రాష్ట్ర ప్రజానీకాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ తరపున కోరారు.

సిఐడి కేసు కొట్టేయండి

- హైకోర్టులో రామోజీ, శైలజ పిటిషన్లు

ప్రజాశక్తి-అమరావతి

తమపై సిఐడి నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ మార్గదర్శి వ్యవస్థాపకులు చెరుకూరి రామోజీరావు, మార్గదర్శి ఫైనాన్షియర్స్ ఎమ్‌డి చెరుకూరి శైలజా కిరణ్ దాఖలు చేసిన వ్యాజ్యాలను మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. విచారణను బుధవారానికి వాయిదా వేస్తున్నామని, అప్పటి వరకు పిటిషనర్లపై కఠిన చర్యలు తీసుకోరాదని సిఐడిని ఆదేశించింది. రామోజీరావు తమను తుపాకీతో బెదిరించి, తమ సంతకాలను ఫోర్జరీ చేసి మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లోని తమ షేర్లను శైలజా కిరణ్ పేరిట రాయించుకున్నారంటూ మార్గదర్శి ఫైనాన్షియర్స్‌లో వాటాదారుడైన జెజె రెడ్డి కుమారుడు యూరి రెడ్డి సిఐడికి ఫిర్యాదు చేశారు. దీంతో సిఐడి అధికారులు ఏ1గా రామోజీరావు, ఏ2గా శైలజను చేర్చుతూ కేసు నమోదు చేసింది.

ధరాఘాతం...?

- ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ద్రవ్యోల్బణం ప్రభావం
- రాజస్థాన్, తెలంగాణల్లో అత్యధికం
- పథకాలతో ఓటర్లకు పార్టీల గాలం

న్యూఢిల్లీ : అధిక ధరల ధాటికి ప్రజానీకం విలవిలలాడటం సహజం. కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితి ఇది. అయితే, అధిక ధరల అంశంపై ఎన్నికల వేళ ప్రజానీకం ఎలా స్పందిస్తారన్నదే ఆసక్తిదాయకం. ఈ ఏడాది మే నెలలో జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అధిక ధరల అంశం కూడా కారణమన్న సంగతి తెలిసిందే. గ్యాస్ సిలిండర్ ధర ఆ రాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది.

ఇదొక్కటే కాదు, దేశ చరిత్రలో ఇటువంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఉల్లిపాయ ధరలు చుక్కలు దాటడంతో 1998 ఎన్నికల్లో అప్పటి బిజెపి ప్రభుత్వం గద్దెదిగాల్సి వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న ద్రవ్యోల్బణం అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. అసలు ఏ రాష్ట్రంలో ఎంత ద్రవ్యోల్బణం ఉంది?

అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరంలలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ద్రవ్యోల్బణం ఉంది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు కూడా దీనికి కారణం. సెప్టెంబరు నెల గణాంకాల ప్రకారం ఛత్తీస్‌గఢ్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.98 శాతంగా నమోదైంది.



ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఇదే అత్యల్పం. మధ్యప్రదేశ్‌లో 3.67 శాతంగా తెలంగాణలో 5.97 శాతంగా, రాజస్థాన్‌లో 6.53 శాతంగా ద్రవ్యోల్బణం నమోదైంది. మిజోరం గణాంకాలు అందుబాటులో లేవు. ఇండియన్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సిపిఐ) ఆధారిత గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం 5.02 శాతానికి తగ్గింది. ఇటీవల కాలంలో ఇలా ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా రెండవసారి. కొన్ని నెలల క్రితం వరకు చుక్కలు దాటి పరుగులు తీసిన ఆహార ధాన్యాల ధరలు కొద్ది మేరకు తగ్గుముఖం పట్టడం దీనికి ఒక కారణం. అయినా, ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ, రాజస్థాన్‌లలో ద్రవ్యోల్బణం దేశవ్యాప్త సగటుకన్నా ఎక్కువగానే నమోదుకావడం గమనార్హం.

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా

వినియోగ విధానాలను బట్టి ద్రవ్యోల్బణం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా నమోదవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సరుకుల సరఫరా, డిమాండ్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలు కూడా దీనిలో కీలకం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరకు సరుకులు సరఫరా చేసే రాష్ట్రాల్లోనూ ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదు అవుతుంది. ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధిక సబ్సిడీలను ఇస్తే ప్రజలకు ఆ మేరకు ఉపశమనం లభిస్తుంది. అందువల్ల ఆ రాష్ట్రంలో ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదవుతుంది. అధిక సబ్సిడీలు ఇచ్చే రాష్ట్రాల్లో తక్కువ ద్రవ్యోల్బణం తక్కువగా ఉండటానికి ఇదే కారణం. పెట్రోలియం ఉత్పత్తులపై అధిక పన్నులు విధించే రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటుంది. సరుకుల రవాణాతోపాటు, ప్రజా రవాణా వ్యవస్థ కూడా పెట్రో ధరలతో ముడిపడి ఉండటమే దీనికి కారణం.

'ఆ' రెండు రాష్ట్రాల్లోనే అధికం...

తాజాగా ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోనే అధిక ద్రవ్యోల్బణం నమోదైంది. రాజస్థాన్‌లో 6.53 శాతం, తెలంగాణలో 5.97 శాతంగా సెప్టెంబరు నెలలో ద్రవ్యోల్బణం ఉంది. ఈ రెండు రాష్ట్రాల ఆదాయంలో వ్యవసాయ ఉత్పత్తులే కీలకం కావడం గమనార్హం. అయినప్పటికీ పప్పు ధాన్యాలను ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రెండు రాష్ట్రాల్లోనూ మిగతా 5లో

నయా ఫాసిజాన్ని ఎదిరిద్దాం

నెతన్యాహు.. మోడీ.. ఇద్దరూ ఇద్దరే!

కమ్యూనిస్టు పార్టీ 103వ వ్యవస్థాపక దినోత్సవ సభలో ప్రకాశ్ కరత్

కొల్‌కతా : నయా ఫాసిజంపై పోరాటం కొనసాగించాలని సిపిఐ(ఎం) అగ్ర నాయకులు ప్రకాశ్ కరత్ పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడడం, దేశంలో మోడీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం వేర్వేరు కాదు. అక్కడ బెంజమిన్ నెతన్యాహు, ఇక్కడ మోడీ ఒకే విధమైన నయా ఫాసిస్ట్ పాలన సాగిస్తున్నాయి. ఈ రెండు ప్రభుత్వాలు అమెరికా సామ్రాజ్యవాదానికి సన్నిహిత మిత్రులు అని కరత్ విమర్శించారు. పాలస్తీనా విమోచనా పోరాటానికి ఎప్పటిలానే తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. మంగళవారం నాడిక్కడ జరిగిన కమ్యూనిస్టు పార్టీ 103వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నాడిక్కడ నిర్వహించిన సదస్సులో కరత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నేత బిమన్‌బసు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సిపిఐ(ఎం) బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీమ్ కూడా పాల్గొన్నారు. అక్కడ పాలస్తీనీయులను నెతన్యాహు ప్రభుత్వం ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణిస్తుంటే, ఇక్కడ మోడీ నేతత్వంలోని బిజెపి ప్రభుత్వం కూడా ఈ దేశంలోని ముస్లింలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని కరత్ విమర్శించారు. ప్రజాస్వామ్యం, రాష్ట్ర హక్కులు, లౌకికవాదం, రాజ్యాంగం లేదా రాజ్యాంగ హక్కులు - అన్నీ నాశనం చేసేందుకు నిరంకుశ మోడీ ప్రభుత్వం తెగబడుతున్నట్టే, పాలస్తీనా ప్రజల హక్కులను కాలరాసేందుకు అక్కడ జాత్యహంకార నెతన్యాహు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అమెరికా ప్రత్యక్ష మద్దతుతో ఇజ్రాయిల్ తన ఆక్రమణ సాగిస్తుంటే, దానికి మోడీ వంతపాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.

న్యాయవ్యవస్థను నాశనం చేసేందుకు మోడీ ప్రభుత్వం ఇక్కడ పావులు మిగతా 5లో

భారత కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సభలో ప్రసంగిస్తున్న ప్రకాశ్ కరత్

ఎదురుకాల్పుల్లో మావోయిస్టు మృతి

ప్రజాశక్తి- చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మావోయిస్టు మృతి చెందారు. పోలీసు అధికారుల కథనం ప్రకారం... బీజాపూర్ అటవీ ప్రాంతంలోని కొరంజెడ్, బందెపారా ఏరియాల్లో 15 నుంచి 20 మంది మావోయిస్టులు ఆశ్రయం పొందుతున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో, డిఆర్‌జి, బస్తర్ ఫైటర్స్, ఎస్‌టిఎఫ్, సిఆర్‌పిఎఫ్-170 బెటాలియన్‌కు చెందిన బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ ఇన్‌ఛార్జి డివిసిఎం.నగేష్, కార్యదర్శి బుచ్చన్న, ఎసిఎం విశ్వనాథ్‌లతో కూడిన మావోయిస్టుల బృందం తారసపడింది. ఈ సందర్భంగా జరిగిన ఎదురు కాల్పుల్లో ఓ మావోయిస్టు చనిపోయారు. ఆయన పేరు నగేష్ అయివుంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలంలో ఎకె 47 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతాన్ని పోలీసు బలగాలు జల్లెడ పడుతున్నాయి.

చంద్రబాబుకు లీగల్ ములాఖత్‌లు కుదింపు

అభ్యంతరం వ్యక్తం చేస్తూ జైళ్ల శాఖ డిఐజికి టిడిపి నాయకుల వినతి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

స్కిల్ స్కామ్ కేసులో నిందితునిగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుకు జైలు అధికారులు లీగల్ ములాఖత్‌ను కుదించారు. 39 రోజులుగా జైల్లో ఉన్న ఆయనను రోజూ రెండుసార్లు న్యాయవాదులు కలుస్తున్నారు. అయితే, సోమవారం నుంచి రోజుకు ఒక్కసారి మాత్రమే లీగల్ ములాఖత్ ఉంటుందని జైలు అధికారులు తేల్చి చెప్పారు. దీనిపై టిడిపి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. లీగల్ ములాఖత్‌లపై ఆంక్షలు తొలగించాలని కోరుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన టిడిపి ముఖ్య నాయకులు జైళ్ల శాఖ డిఐజి రవికిరణ్‌ను కలిసి మంగళవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు న్యాయపోరాటానికి అడ్డంకులు సృష్టించేందుకే ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి లీగల్ ములాఖత్‌లపై ఆంక్షలు పెట్టిందని విమర్శించారు. చంద్రబాబుపై కేసులపై కేసులు పెడుతున్నారని, వీటిపై పోరాటం కోసం ఆయన నిత్యం న్యాయవాదులతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని తెలిపారు. లీగల్ ములాఖత్‌లపై ఆంక్షలు తొలగించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో టిడిపి నాయకులు నిమ్మకాలయ చినరాజప్ప, జవహర్, బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, వేగుళ్ల జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బూరుగుపల్లి శేషారావు, ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, బొడ్డు వెంకటరమణచౌదరి, మద్దిపాటి వెంకట రాజు తదితరులు ఉన్నారు.

జైళ్ల శాఖ డిఐజికి వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

హెల్త్ బులెటిన్ ప్రతిని అందించండి :ఎసిబి న్యాయమూర్తి ఆదేశం

చంద్రబాబునాయుడుని మంగళవారం ఉదయం పది గంటలకు ఎసిబి న్యాయమూర్తి ఎదుట వర్చువల్‌గా జైలు అధికారులు హాజరయ్యారు. చంద్రబాబు హెల్త్ బులెటిన్ విషయంలో ఆయన తరుపు లాయర్లు పిటిషన్ మిగతా 2లో

బాణసంచా గోదాంలో భారీ ప్రమాదం

- 10 మంది సజీవ దహనం
- మరో ప్రమాదంలో ఒకరి మృతి
- తమిళనాడులో విషాదం

చెన్నై : బాణాసంచా గోదాంలో జరిగిన భారీ ప్రమాదంలో పది మంది సజీవ దహనమయ్యారు. ఇదే తరహా మరో ప్రమాదంలో మరొకరు మరణించారు. తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో మంగళవారం ఈ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రెంగపాలయం వద్ద ప్రైవేటు బాణాసంచా ఫ్యాక్టరీలో జరిగిన ఘటనలో ఎనిమిదిమంది మహిళలతో సహా 10 మంది ప్రాణాలు కోల్పోయారు. కిచనయకంపట్టి వద్ద మరో ప్రైవేట్ బాణాసంచా ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో 35 ఏళ్ల వ్యక్తి మరణించారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే అగ్నిమాపక, రెస్క్యూ సర్వీస్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ప్రాథమిక విచారణ ప్రకారం రెంగపాలయం యూనిట్‌లో కొత్తగా తయారు చేసిన బాణాసంచాను పరీక్షిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో 80 మంది వరకూ కార్మికులు ఉన్నారు. గాయపడిన వారిని శ్రీవిల్లిపుత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. కిచనయకంపట్టి వద్ద ఫ్యాక్టరీలోనూ బాణాసంచా పేల్చుతున్న సమయంలోనే ప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. రెండు బాణాసంచా గోదాముల యజమానులపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ప్రమాదాలపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారిపై ఆధారపడిన కుటుంబాలకు రూ.3 లక్షల చొప్పున, గాయపడిన వారికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. తమిళనాడులో వివిధ బాణాసంచా ఫ్యాక్టరీల వద్ద ఈ నెలలో జరిగిన ప్రమాదాల్లోనే ఇప్పటి వరకూ 37 మంది మరణించారు.

వివిటిపిఎల్ రెండోదశ ప్రారంభం

- రూ.633 కోట్లతో విస్తరణ

3

దిగ్గజ ప్రయివేటు బ్యాంక్‌లపై ఆర్‌బిఐ కొరడా

- ఐసిఐసిఐ, కొటాక్‌కు జరిమానా

బైక్‌పై బాలుడి మృతదేహం తరలింపు

ప్రజాశక్తి- మడకశిర (సత్యసాయి జిల్లా)

వైద్యులు నిర్దయగా వ్యవహరించడంతో కుమారుడి మృతదేహాన్ని తల్లిదండ్రులు ద్విచక్ర వాహనంపై తరలించాల్సి వచ్చింది. ఈ హృదయవిదారకర ఘటనకు సంబంధించి బాలుడి కుటుంబసభ్యుల కథనం ప్రకారం... శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం హనుమంతనపల్లి గ్రామానికి చెందిన రాధమ్మ, పాతలింగప్ప ఒక్కగానొక్క కుమారుడు రుషి (5) గత వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. స్థానికంగా చికిత్స చేయించినా నయం కాకపోవడంతో మంగళవారం మడకశిర ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే ఆ బాలుడు మృతి చెందాడు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు ఆస్పత్రి అంబులెన్స్ ఇవ్వడానికి కుంటిసాకులతో వైద్యులు నిరాకరించారు. ప్రయివేటు వాహనదారులు రూ.5 వేల వరకూ అడిగే అవకాశం ఉందని తెలుసుకున్న ఆ కూలీ దంపతులు అంత మొత్తాన్ని వెచ్చించలేక తమ కుమారుడి మృతదేహాన్ని వారు వచ్చిన ద్విచక్ర వాహనంలోనే ఇంటికి తీసుకెళ్లారు. దాదాపు 30 కిలోమీటర్లు తల్లి ఏడుస్తూ కుమారుడిని మృతదేహాన్ని మోయగా, తండ్రి వాహనాన్ని నడిపారు.

కాగ్‌కు కేంద్రం సంకెళ్లు!

- స్వతంత్ర సంస్థపై మోడీ సర్కార్ పెత్తనం

న్యూఢిల్లీ : ప్రభుత్వ సంస్థల పనితీరులోని లోపాలను ఎండగట్టడం కాగ్ పని. తద్వారా తాను ఆడిట్ చేసిన సంస్థల వ్యవహారాలలో ఆర్థిక జవాబుదారీతనం, పారదర్శకత పెంచేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తుంది. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి స్వతంత్ర సంస్థలకు తనదైన శైలిలో సంకెళ్లు వేసింది. దీంతో వాటి పనితీరు మందగిస్తోంది. ఇలాంటి సంస్థల్లో కాగ్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయమే. కాగ్ సమర్ధవంతంగా పనిచేయకుండా అధికారంలో ఉన్న వారే అడ్డుకుంటున్నారని అనేకరుజువులు కన్పిస్తున్నాయి.

75 శాతం తగ్గిన నివేదికలు

కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు సంబంధించి 2015లో కాగ్ 55 నివేదికలు అందజేయగా, 2020లో ఆ సంఖ్య 14కు తగ్గిపోయింది. అంటే నివేదికలు 75% తగ్గాయన్న మాట. 2015లో కాగ్ నుంచి 55 నివేదికలు వస్తే ఆ తర్వాత సంవత్సరాలలో వాటి సంఖ్య 42, 45, 23, 21, 14కు తగ్గుతూ వచ్చింది. రక్షణ ఆడిట్ నివేదికలు 2017లో ఏడు అందగా 2020లో ఒక్కటీ రాలేదు. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు కాగ్ తన నివేదికల ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి దాని ప్రతిష్టను పలు సందర్భాలలో మసకబార్చింది. 2జీ వేలం, బొగ్గు గనుల వేలం, కామన్వెల్త్ క్రీడలు వంటి ఎన్నో ఉదంతాలపై కాగ్ మన్మోహన్ ప్రభుత్వ వైఖరిని తూర్పారబట్టింది.



'బదిలీ' బహుమతి

ఇటీవలి కాలంలో కాగ్‌లో ఆ వాడి కన్పించడం లేదు. కాగ్‌ను స్వతంత్ర సంస్థగా పనిచేయించేందుకు కొందరు ఉద్యోగులు ప్రయత్నించగా, వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. కొద్ది వారాల క్రితం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రజా ప్రతినిధులకు 12 కాగ్ మిగతా 5లో

జగన్‌పై హత్యాయత్నం కేసు.. ఎన్‌ఐఎ విచారణపై స్టే

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

విశాఖపట్నం విమానాశ్రయంలో తనపై జరిగిన కోడికత్తితో దాడి కేసులో విశాఖలోని ఎన్‌ఐఎ కోర్టు విచారణను ఎనిమిది వారాలపాటు నిలిపేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ కె శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. హత్యాయత్నం వెనుక కుట్ర కోణంపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) దర్యాప్తు చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలన్న తమ పిటిషన్‌ను విజయవాడ ఎన్‌ఐఎ కోర్టు కొట్టేయడాన్ని ఆ కేసులో బాధితుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది.

రేపు కర్నూలు జిల్లా పర్యటనకు సిఎం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 19న కర్నూలు జిల్లా పర్యటనకు వెళ్లనున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని వీవర్స్‌కాలనీ వైడబ్ల్యుసిఎస్ మైదానంలో జరిగే బహిరంగ సభలో జగనన్న చేదోడు పథకం లబ్ధిదారులకు ఈ సందర్భంగా బటన్ నొక్కి నిధులు విడుదల చేయనున్నారు. అనంతరం బహిరంగ సభలో సిఎం మాట్లాడనున్నారు. సిఎం జగన్ తాడేపల్లి నుంచి ఉదయం 8:30 గంటలకు ఎమ్మిగనూరుకు బయలుదేరి తిరిగి మధ్యాహ్నానికి తాడేపల్లికి చేరుకుంటారు.

కొల్లు రవీంద్ర అక్రమ నిర్బంధంపై పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

తన భర్త కొల్లు రవీంద్రను పోలీసులు అక్రమ గృహ నిర్బంధంలో పెట్టారని, ఆయనను విడిచి పెట్టేలా ఉత్తర్వులు జారీ చేయాలంటూ కొల్లు నీలిమ హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. పోలీసుల చర్య రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. వెంటనే విడిచిపెట్టేలా చేసి స్వేచ్ఛగా తిరిగేలా చేయాలని కోరారు. ఎలాంటి కేసు నమోదు చేయకుండా, నోటీసు ఇవ్వకుండా, అకారణం గా గృహ నిర్బంధంలో ఉంచారని చెప్పారు. ఈ పిటిషన్‌ను బుధవారం హైకోర్టు విచారణ చేసే అవకాశముంది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

పోర్టల్ ద్వారానే ప్రైవేటు స్కూళ్లకు అనుమతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రైవేటు పాఠశాలల అనుమతి మంజూరు కేవలం ఆన్‌లైన్ పోర్టల్ ద్వారానే ఇస్తామని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆదేశించారు. పాఠశాలల అనుమతి అంశంపై ప్రైవేట్, అన్ ఎయిడెడ్ అసోసియేషన్ ప్రతినిధులతో సమగ్ర శిక్ష కార్యాలయంలో మంగళవారం ఆయన చర్చించారు. ఎన్‌ఒసి వంటివి అప్‌లోడ్ చేయడానికి పోర్టల్ పునరుద్ధరణ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు చెందిన వార్షిక అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులను సంబంధిత విద్యాశాఖ అధికారులకు సమర్పించాలని తెలిపారు. పాఠశాలల నోటీస్ బోర్డులో తరగతుల వారీ విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డైరెక్టరు పి పార్వతి పాల్గొన్నారు.

హెల్త్ బులిటెన్ పిటిషన్‌పై కౌంటర్ వేయండి

సిఐడిని ఆదేశించిన ఎసిబి కోర్టు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యంపై ఆందోళన వుందని, ఆయన హెల్త్ బులిటెన్‌ను కుటుంబ సభ్యులకు ఇవ్వాలని న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై ఎసిబి కోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. చంద్రబాబు తరపు న్యాయవాదుల పిటిషన్‌పై కౌంటర్‌ను దాఖలు చేస్తే మంగళవారం మధ్యాహ్నం విచారణ చేస్తామని ఎసిబి కోర్టు తెలిపింది. సిఐడి తరపున న్యాయవాదులు సాయంత్రం కౌంటర్ దాఖలు చేయడంతో విచారణ వాయిదా పడింది.

పండగ తర్వాత విచారణకు వస్తా
సిఐడికి కిలారు రాజేష్ లేఖ

టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సన్నిహితులు కిలారు రాజేష్ మంగళవారం సిఐడి విచారణకు గైర్హాజరయ్యారు.

చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

- **ఫైబర్‌నెట్ కేసులో విచారణ వాయిదా**

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో/అమరావతి

స్కిల్ డెవలప్‌మెంటు కేసులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు రిజర్వు చేసింది. శుక్రవారం తీర్పు ఇవ్వనుంది. అలాగే ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను కూడా శుక్రవారానికి వాయిదా వేసింది. చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదీతో కూడిన ధర్మాసనం ఎదుట వాదనలు ముగిశాయి. ఎపి ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. 'ఈ కేసులో 17ఏ సెక్షన్ వర్తించదు. పాత నేరాలకు సంబంధించి ఈ సెక్షన్ వర్తించదు. 17ఏ సెక్షన్ అధికారిక నిర్ణయాల సిఫార్సులకు మాత్రమే వర్తిస్తుంది. ఈ సెక్షన్ అవినీతిపరులకు రక్షణ చట్టం కాకూడదు. ప్రజా ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకునేవాళ్లు ఇబ్బందిపడకూడదనే ఈ చట్టం తీసుకొచ్చారు. ఈ కేసులో ఆరోపణలన్నీ ప్రత్యేక కోర్టు ద్వారా విచారించదగినవే' అని రోహత్గీ వాదించారు. 17ఏ వర్తిస్తుందని చంద్రబాబు తరపున న్యాయవాది హరీష్ సాల్వే వాదించారు. చంద్రబాబు తరపున మరో న్యాయవాది సిద్ధార్థ లూథ్రా జోక్యం చేసుకుని మధ్యంతర బెయిల్ కోరారు. దీనికి జస్టిస్ అనిరుద్ధబోస్ జోక్యం చేసుకుని తాము ప్రధాన విషయం విన్నామని, తీర్పునే వెలువరిస్తామని అన్నారు. మధ్యంతర బెయిల్ ఇవ్వలేదు.

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. కోర్టు విచారణ జరిగేవరకు అరెస్టు చేయొద్దన్న అభ్యర్థనను పొడిగించాలని చంద్రబాబు తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోరారు. దీంతో అప్పటి వరకు అరెస్టు చేయొద్దన్న అభ్యర్థనను అంగీకరించాలని సుప్రీంకోర్టు సూచించింది.

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ గురువారానికి వాయిదా పడింది. చంద్రబాబుకు బెయిల్ ఇచ్చేందుకు ఎసిబి కోర్టు నిరాకరించడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు వచ్చినప్పుడు ఆయన న్యాయవాది విచారణను వాయిదా వేయాలని కోరారు. అందుకు అనుమతినిస్తూ జస్టిస్ కె సురేష్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

జనవరి నాటికి మూడోదశ సర్వే పూర్తి

- **భూహక్కు, భూరక్షపై**

కేబినెట్ సబ్ కమిటీ భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న భూహక్కు-భూరక్ష పథకం మూడో దశను 2024 జనవరి నాటికి పూర్తి చేయాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. మంగళవారం 'జగనన్న భూహక్కు-భూరక్ష'పై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, ప్రభుత్వ సలహాదారు అజేయ కల్లం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమగ్ర సర్వేపై మంత్రుల కమిటీ సమీక్షించింది. దేశంలోనే అత్యంత వేగంగా సమగ్ర సర్వే మన రాష్ట్రంలోనే జరుగుతోందని, ఇప్పటి వరకూ రెండు దశల్లో సర్వే పూర్తి చేశామని మంత్రులు తెలిపారు. మొత్తం నాలుగువేల గ్రామాల్లో భూహక్కు పత్రాలను పంపిణీ చేశామని, మూడోదశ సర్వేను వచ్చే ఏడాది జనవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా అన్ని విభాగాల అధికారులు పనిచేయాలని సూచించారు. ఇటీవల కేంద్ర కార్యదర్శి అడిషన్ జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారులతో పాటు ఐదు రాష్ట్రాల నుంచి సర్వే విభాగానికి సంబంధించిన కమిషనర్లు కూడా రాష్ట్రంలో పర్యటించి ఇక్కడ అమలవుతున్న విధానాన్ని పరిశీలించారని తెలిపారు. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 13,072 గ్రామాల్లో డ్రోన్ ఫ్లయింగ్ ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు. తొమ్మిదివేల గ్రామాలకు డ్రోన్ ఇమేజ్‌లను పంపించామని అన్నారు. మూడోదశకు సంబం ధించి ఇప్పటికే 360 గ్రామాల్లో సర్వే పూర్తయిం దని, అర్బన్ ప్రాంతాల్లో కూడా సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఇంకా రాష్ట్ర వ్యాప్తంగా 123 అర్బన్ లోకల్ బాడీస్‌లో 15.02 లక్షల ఎకరాలను సర్వే చేయాల్సి ఉందని, మూడోదశ నాటికి నాలుగు యుఎల్‌బిల్లో సర్వే ప్రక్రియ పూర్తి చేసి హక్కు పత్రాలను అందించాలనే లక్ష్యం మేరకు పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిసిఎల్ఎ సాయిప్రసాదు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ గోపాలకృష్ణ ద్వివేది, ప్రిన్సిపల్ సెక్రటరీ బి రాజశేఖర్, సర్వే కమిషనర్ సిద్ధార్థ్ జైన్, కమిషనరు సూర్య కుమారి, ఎంఎయుడి డైరెక్టరు కోటేశ్వరరావు, గనులశాఖ జెడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలు మార్చేస్తున్నారు

- **ఎన్నికల సంఘానికి టిడిపి ఫిర్యాదు**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫ్యాక్షన్ ప్రభావిత ప్రాంతంలో పోలింగ్ కేంద్రాలు మార్చేసి అధికార పార్టీ నేతలు అక్రమాలకు ప్రయత్నిస్తున్నారని రాష్ట్ర ఎన్నికల సంఘానికి టిడిపి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆ పార్టీ ఎమ్మెల్సీలు పి అశోక్‌బాబు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాను సచివాలయంలో కలిసి మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం అశోక్‌బాబు మీడియాతో మాట్లాడుతూ.. గురజాలలో మూడు పోలింగ్ బూత్‌లు మార్చాలని 2021లో ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి జిల్లా కలెక్టరుకు లేఖ రాశారని తెలిపారు. క్షేత్రస్థాయిలో విచారించి, స్థానికంగా అన్ని పార్టీలతో సంప్రదించి నిర్ణయం తీసుకోవాల్సిన అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ఇదే నియోజకవర్గంలో 6 గ్రామాల్లోని 18 పోలింగ్ బూత్‌లను ఇష్టానుసారం మార్చేశారని వివరించారు.

చంద్రబాబు ఆరోగ్య సమాచారాన్ని బహిర్గతం చేయాలి: కళా వెంకట్రావు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్య సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బహిర్గతం చేయాలని పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు కళావెంకట్రావు డిమాండ్ చేశారు. వైద్య పరీక్షలు చేసిన వెంటనే నివేదికలు జైలు అధికారులు ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాల ప్రకారమే చంద్రబాబు ఆరోగ్య సమస్యలను జైలు సిబ్బంది తొక్కిపెడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి, ఎన్‌టిఆర్ కుటుంబాన్ని ఉద్దేశించి వైసిపి నేతలు, మంత్రులు మతిలేకుండా మాట్లాడుతున్నారని మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి ఆగ్రహించారు. భువనేశ్వరిని కలవడానికి వెళ్లేవారిపై ప్రభుత్వం అంత కర్కశంగా ఎందుకు వ్యవహరిస్తోందని ప్రశ్నించారు.

నన్ను కలవొద్దనడానికి హక్కెక్కడిది? : భువనేశ్వరి

ప్రజలు, మద్దతుదారులు నన్ను కలవకూడదని చెప్పడానికి ప్రభుత్వానికి హక్కెక్కడిదని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి ప్రశ్నించారు. చంద్రబాబుకు మద్దతుగా రాజమండ్రిలో ఉన్న తనను కలిసి మనోధైర్యాన్ని ఇవ్వడానికి టిడిపి శ్రేణులు సంఘీభావ యాత్ర చేపడితే అందులో తప్పేముందని ట్విట్టర్ (ఎక్స్)లో ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తలు తమ బిడ్డల్లాంటి వాళ్లు అని పేర్కొన్నారు. బాధలో ఉన్న అమ్మను కలిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.

కన్నులపండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు

- **అన్నపూర్ణాదేవి అలంకారంలో 'దుర్గమ్మ'**

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మూడోరోజు దుర్గమ్మను శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. మంగళవారం తెల్లవారుజాము 4 గంటల నుంచే దుర్గమ్మను దర్శించుకునేందుకు దేవాలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. అన్నపూర్ణాదేవి అలంకారంలోని దుర్గమ్మను మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మహిళా కమిషన్ ఛైర్మన్ వాసిరెడ్డి పద్మ, జనసేన నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ దర్శించుకున్నారు.

సింహ వాహనంపై మలయప్ప
ఆకట్టుకున్న తమిళనాడు కళాబృందాల ప్రదర్శన

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం యోగనరసింహస్వామి అలంకారంలో శ్రీమలయప్పస్వామి సింహ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించారు. శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సింహ వాహన సేవలో తమిళనాడు రాష్ట్రం నుంచి విచ్చేసిన కళాబృందాల ప్రదర్శన అద్భుతంగా ఆకట్టుకుంది. విజయవాడకు చెందిన వైజయంతిమాల ఆధ్వర్యంలో కోలాటాలు, విశాఖపట్నం చెందిన పరమేశ్వర శర్మ బృందం కోలాటాలతో ఆడిపాడి అభినయించారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర సంగీత నత్య కళాశాల విద్యార్థుల సంప్రదాయ నృత్యం ఆకట్టుకుంది. సింహ వాహన సేవలో మొత్తం 11 కళాబందాలు, 284 మంది కళాకారులు పాల్గొని తమ సంగీత, నృత్య, కళా రూపాలు ప్రదర్శించడం విశేషం.

దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి పెద్దిరెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ఇఒ, ఛైర్మన్, ఎమ్మెల్యే వెలంపల్లి

వారాహి ఐదో విడతపై చర్చ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, వారాహి యాత్ర ఐదో విడత నిర్వహణ అంశాలపై జనసేన-టిడిపి సమన్వయ కమిటీల ఉమ్మడి సమావేశ నిర్వహణ అంశాలపై జనసేన అధినేత పవన్‌కల్యాణ్, రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ సుదీర్ఘంగా చర్చించారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఈ భేటీ జరిగింది. రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులు, సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం వల్ల కృష్ణా, పశ్చిమ డెల్టాలో నాలుగు లక్షల ఎకరాలు ఎండిపోయిన అంశం చర్చకు వచ్చింది. రైతుల పక్షాన నిలవాలని, అందుకు చేపట్టే పోరాటంపై ప్రణాళిక సిద్ధం చేయాలని పవన్‌కల్యాణ్ సూచించారు. ఉద్యోగులకు వేతనాలు సకాలంలో ఇవ్వడం లేదని, జనసేన నాయకులు, మహిళలపై అక్రమ కేసులు పెడుతున్నారని భేటీలో చర్చించారు.

అభివృద్ధి పనులు ఆగకూడదు

సుందర విశాఖ లక్ష్యం • మంత్రి ఆదిమూలపు సురేష్

విశాఖలో ట్రాన్సిట్ కార్యాలయాల ఏర్పాటు కమిటీతో సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'వచ్చే నెల రోజులు అత్యంత కీలకం, విశాఖ జిల్లాను అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దే అభివృద్ధి పనుల దిశగా కమిటీ విధులు నిర్వర్తించాలి' అని రాష్ట్ర మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. విశాఖలో సిఎం వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయం తాత్కాలిక (ట్రాన్సిట్) వసతి, కార్యాలయాలకు అవసరమైన భవనాల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి సహకరిస్తున్న కమిటీతో విఎంఆర్‌డిఎ భవనంలో మంగళవారం ఆయన సమీక్ష జరిపారు. ఆ కమిటీలో సభ్యులైన కలెక్టర్ ఎ.మల్లికార్జున, జెసి విశ్వనాథన్, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ సహ పలువురు అధికారు లకు దిశానిర్దేశం చేశారు. నగరంలో గుంతలు లేని రోడ్లు, పరిశుభ్రత, సుందరీకరణ, వేస్ట్ మేనేజ్‌మెంట్ పనులు సక్రమంగా జరగాల ని ఆదేశించారు. ముఖ్యంగా థీమ్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలకు రూప కల్పన చేయాలని తెలిపారు. జి-20 గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సు వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా చేసిన చరిత్ర విశాఖకు ఉందని, సాగర తీరం ప్రకృతి వరమని అన్నారు. ప్రజలను ఆహ్లాదపరిచే ప్రాజెక్టులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ ప్రాజెక్టుల జాబితాలను తనకు అందజే యాలని మంత్రి కోరగా అధికారులు వివరాలు ఇచ్చారు.

కమిటీ సభ్యుల పర్యటన

సమావేశం ఓ వైపు జరుగుతుండగా కొందరు సభ్యులు సాగర తీరం వెంబడి పర్యటన చేసినట్లు తెలు స్తోంది. డిసెంబర్‌లోగా విశాఖకు జగన్ మకాం మార్చను న్నట్టు వెల్లడించడంతో పెద్ద ఎత్తున అధికారులు విశాఖను చుట్టేస్తున్నారు.

4,230 ఆక్వా విద్యుత్ సబ్సిడీ కనెక్షన్లు

- **వచ్చే నెల నుంచి అమలు**
- **ఆక్వా సాధికారత కమిటీ నిర్ణయం**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 4,230 ఆక్వా విద్యుత్ సబ్సిడీ కనెక్షన్లను అందించేందుకు చర్యలు తీసుకున్నామని ఆక్వా సాధికారత కమిటీ సభ్యులు తెలిపారు. ఇంధనశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు, అప్సడా వైస్ ఛైర్మన్ వడ్డి రఘురామ్ ఆధ్వర్యంలోని ఆక్వా సాధికారత కమిటీ సమావేశం సచివాలయంలో మంగళవారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఇ-ఫిష్ సర్వేలో 46,433 ఆక్వా విద్యుత్ కనెక్షన్లు సబ్సిడీకి అర్హత ఉన్నాయని గుర్తించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. రైతుల నుంచి వచ్చిన మరో 4,230 దరఖాస్తులను పరిశీలించి సబ్సిడీకి అర్హత ఉన్నట్లు నిర్ధారించినట్లు వెల్లడించారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి సబ్సిడీ విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో వంద కౌంట్ రొయ్యలకు కెజి రూ.240గా ధరను ఖరారు చేసినట్లు తెలిపారు. ఇంతకంటే తక్కువకు కొనుగోళ్లు చేయడానికి వీల్లేదని పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌లో ప్రతినెలా వెయ్యి మెట్రిక్ టన్నుల ఆక్వా ఉత్పత్తులను విక్రయిస్తున్నారని, దీనిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆక్వాహబ్‌ల ద్వారా స్థానిక మార్కెట్‌లో వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. గతంలో ఆక్వా ఫీడ్, సీడ్ రేట్లను నియంత్రించే విధానం లేకపోవడం వల్ల ఆక్వా రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్ల ఒడిదొడుకులకు స్థానికంగా ఆక్వారంగం ఇబ్బందులను చవిచూసిందన్నారు. వీటిని క్రమబద్ధీకరించేందుకు కమిటీ ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని వివరించారు. ఇప్పటివరకు ఆరుసార్లు ఆక్వాఫీడ్, సీడ్ రేట్ల పెరుగుదలను నియంత్రించ గలిగినట్లు చెప్పారు. ఈ సమావేశంలో వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, మత్స్యశాఖ కమిషనరు కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ విధానాలకు నిరసనగా

నవంబర్‌లో 72 గంటల మహాధర్నా

- **సంయుక్త కిసాన్‌మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపు**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబరునెల 26,27,28 తేదీలలో విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్‌మోర్చా-కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. మహాధర్నా నిర్వహణకు ఏర్పాటైన స్టీరింగ్ కమిటీ సమావేశం మంగళవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగింది. ఈ సమావేశానికి సం యుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనరు వడ్డే శోభనాద్రీశ్వర రావు అధ్యక్షత వహిం చారు. ఈ సమా వేశంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జెట్టి గురునాథ రావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ నరసింహారావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాథ్‌ను స్టీరింగ్ కమిటీలోకి అదనంగా తీసుకోవాలని నిర్ణయించారు.

మహాధర్నా నిర్వహణకు గానూ ప్రచార కమిటీ, ఏర్పాటు కమిటీ, సోషల్ మీడియా కమిటీలను ఏర్పాటుచేశారు. ఈ నెల 30లోపు అన్ని జిల్లాల్లో రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, జాయింట్ సమావేశాలు నిర్వహించాలని, అన్ని జిల్లాలకూ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం హాజరవ్వాలని నిర్ణయించారు. ఢిల్లీలో జరిగిన అఖిలభారత రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్‌ల సమావేశంలో ప్రకటించిన డిక్లరేషన్ కాపీలను, మహాధర్నా కరపత్రాలను ముద్రించి విస్తృతంగా పంపిణీ చేయనున్నారు.

సమావేశం అనంతరం స్టీరింగ్ కమిటీ నాయకత్వాన విజయవాడ నార్త్ ఎసిపి రవికాంత్‌ను కలుసుకుని మహాధర్నాకు అనుమతి గురించి చర్చించారు. ఈ సమావేశంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, రైతు సంఘం నాయకులు వై కేశవరావు, రైతు కూలీ సంఘం కార్యదర్శి ఎస్ ఝాన్సీ, నాయకులు చుండూరు రంగారావు, చిట్టిపాటి వెంక టేశ్వర్లు, నర్సింగరావు, రవీంద్రనాథ్, కుర్రా నరేంద్ర, ఎవి నాగేశ్వరరావు, వెంకటసుబ్బయ్య, కె ధనలక్ష్మి పాల్గొన్నారు.

2 లక్షల చదరపు గజాలు

విశాఖలో వసతిపై అంచనా

వివిధ శాఖల నుండి అందుతున్న ప్రతిపాదనలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

విశాఖకు తరిలే ప్రక్రియలో భాగంగా వివిధ శాఖలకు కనీసం 2 లక్షల చదరపు గజాల విస్తీర్ణంలో వసతిని ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అధికారయంత్రాంగం భావిస్తోంది. వివిధ శాఖల నుండి అందుతున్న ప్రతిపాదనల మేరకు ఈ అంచనాకు ఉన్నతస్థాయి అధికారులు వచ్చారు. వసతుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఒకవైపు విశాఖలో పర్యటిస్తుండగా మరోవైపు వివిధ శాఖల అధికారులు భారీ కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్‌నుండి అమరావతికి తరలింపు సందర్భంగా చోటుచేసుకున్న పొరపాట్లు మళ్లీ దొర్లకుండా ప్రతిపాదనలను అందచేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం మంగళవారం నాటికి పది శాఖలు తమ ప్రతిపాదనలను అందచేశాయి, ఒక్కో ఒక్కో శాఖ కనీసం వెయ్యి నుంచి 2500 చదరపు గజాల విస్తీర్ణం వరకు కావాలని కోరుతున్నట్లు తెలిసింది. వీటి ఆధారంగా ప్రాథమికంగా రెండు లక్షల చదరపు గజాలు అవసరమవుతుందని భావించినప్పటికీ, పూర్తిస్థాయిలో ప్రతిపాదనలు అందిన తరువాత మరింతగా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం అమరావతిలో ఉన్న భవనాల విస్తీర్ణానికి తగ్గకుండా ఈ ప్రతిపాదనలు అందుతున్నాయి, కొన్ని శాఖలు ఇంకా ఎక్కువ కూడా కోరుతున్నట్లు చెబుతున్నారు. విశాఖలో ఏర్పాటు చేసే కార్యాలయాలు కార్పొరేట్ తరహాలో ఉండాలని పలు శాఖల అధికారులు కోరతున్నట్లు సమాచారం.

రూ.6,829 కోట్లతో గిరిజనాభివృద్ధి

- **ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర**

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌టి సబ్‌ప్లాన్ ద్వారా రాష్ట్రంలో రూ.6,829 కోట్ల వ్యయంతో గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతేడాది కంటే రూ.784 కోట్ల అధిక బడ్జెట్ ఈ ఏడాది ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు కేయించినట్లు వెల్లడించారు. నిధుల్లో ప్రతి రూపాయి గిరిజన సంక్షేమానికి వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, నిధుల వినియోగంలో ప్రభుత్వ శాఖలు వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన 27వ ఎస్‌టి కాంపోనెంటు నోడల్ ఏజెన్సీ సమావేశంలో రాజన్న దొర సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సమీక్షించారు. 2022-23 ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు రూ.6,144.90 కోట్లు మంజూరు చేయగా, ఈ ఏడాది రూ.6,829.09 కోట్లు కేటాయించారన్నారు. ఈ నిధులతో గిరిజన గూడెలకు రహదారులు, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులు కల్పించడం, ఉచిత విద్యుత్ సరఫరా, విద్యాసంస్థల్లో సౌకర్యాలు మెగురుపర్చడంతో పాటు నవరత్నాలు ద్వారా వివిధ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో గిరిజనశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, డైరెక్టరు మురళి, ట్రైకార్ ఎమ్‌డి రవీంద్రబాబు, జిసిసి ఎమ్‌డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తుపాకి గురిపెట్టి వాటాలు రాయించుకున్నారు

మార్గదర్శి మాజీ ప్రమోటర్

జిజె రెడ్డి కుమారుడు యూరిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మార్గదర్శిలోని తమ వాటాలను రామోజీరావు బలవంతంగా తుపాకి గురిపెట్టి రాయించుకున్నారని మార్గదర్శి మాజీ ప్రమోటర్ జిజె రెడ్డి కుమారుడు యూరిరెడ్డి ఆరోపించారు. మంగళవారం విజయవాడలో ఆయన సుప్రీంకోర్టు న్యాయవాది శివరామిరెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. 1962లో మార్గదర్శి ఏర్పాటు చేసినప్పుడు తన తండ్రి జిజె రెడ్డి అందులో రూ.5 వేలు పెట్టుబడిగా పెట్టారని తెలిపారు. తమకు దాదాపు 23 శాతం వాటా వస్తుందన్నారు. తమ తండ్రి చనిపోయాక 2016లో తమ వాటాలకు సంబంధించిన అంశాలపై మాట్లాడేందుకు వెళ్లగా తనపై తుపాకి గురిపెట్టి తమ పేరున వున్న 288 షేర్‌లను బలవంతంగా రాయించుకొన్నారని అన్నారు. తమ షేర్‌లను అక్రమంగా రామోజీరావు కోడలు శైలజా కిరణ్ పేరిట బదిలీ చేయించుకున్నారని ఆరోపించారు. ఈ అంశంలో వారు తమ సంతకాలను ఫోర్జరీ కూడా చేశారని అన్నారు. ఈ విషయాన్ని సిఐడికి ఈ నెల 13న ఫిర్యాదు చేశానని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన నేరంపై ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు ఫిర్యాదు చేశారు? ఈ సివిల్ తగాదాను సంబంధిత వేదికలపై ఫిర్యాదు ఎందుకు చేయలేదన్న విలేకరుల ప్రశ్నలకు జవాబును దాటవేస్తూ సమావేశాన్ని అర్థాంతరంగా ముగించారు.

అమరావతి జెఎసికి అనుబంధంగా గవర్నమెంటు రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిజెఎసి అమరావతికి అనుబంధంగా కలిసి పనిచేస్తామని ఎపి గవర్నమెంటు రిటైర్డు ఎంప్లాయీస్ అసోసియేషన్ తెలిపింది. ఎపిజెఎసి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావును ఆ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిఎస్ఎస్ఎన్‌పి శాస్త్రి, ఐ లక్ష్మీనారాయణ, కోశాధికారి ఎన్ నాగరాజు విజయవాడలోని రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బొప్పరాజు, దామోదరరావు మాట్లాడుతూ ఒకటో తేదీన అందాల్సిన పెన్షన్ సకాలంలో అందకపోవడం బాధాకరమని తెలిపారు. పెన్షనర్లకు సకాలంలో చెల్లించాలని తాము ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా కోరామన్నారు. రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

పోలీసు స్టేషన్‌కు తాళం

న్యాయం చేయలేదంటూ ఆగ్రహించిన మహిళ

ప్రజాశక్తి - పెందుర్తి (విశాఖపట్నం)

తమకు న్యాయం చేయలేదంటూ ఆగ్రహించిన ఓ మహిళ పోలీస్ స్టేషన్ గేటుకు తాళం వేసి నిరసన తెలిపింది. ఈ ఘటన విశాఖ జిల్లా పెందుర్తిలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. బాధితు రాలు ఎస్.గౌతమి కథనం ప్రకారం.. కృష్ణరాయ పురంలో ఓ అపార్టుమెంట్‌లోని ప్లాట్‌ను రూ.15 లక్షలకు కొనుగోలు చేసే క్రమంలో ఐదు లక్షలను అడ్వాన్స్‌గా ఇచ్చారు. కొన్ని వస్తువులను ప్లాట్‌లో పెట్టారు. బిల్డర్ వచ్చి తనకు ఏ డబ్బులూ ఇవ్వలేదని, తాను ఏ పేపర్ మీదా సంతకం పెట్టలేదని సామాన్లు బయటపడేశాడు. పోలీసులకు ఈ విషయమై ఫిర్యాదు చేశారు. వారం రోజులుగా స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలేదని వాపోయారు. పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తాళం వేశారు.

చంద్రబాబుకు లీగల్ ములాఖత్‌లు కుదింపు

(మొదటి పేజీ తరువాయి)

వేశారు. ఇకపై వైద్య నివేదిక ప్రతిని చంద్రబాబుకు అందజేయాలని కోర్టు ఆదేశించింది. చంద్రబాబు తరుపు లాయర్ల పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని సిఐడికి నిర్దేశించింది. సిఐడి తరుపు న్యాయవాదులు మంగళవారం సాయంత్రం కౌంటర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు బుధవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

నిలకడగా చంద్రబాబు ఆరోగ్యం
హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసిన జైలు సూపరింటెండెంట్

చంద్రబాబునాయుడు ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యుల బృందం తెలిపింది. ఈ మేరకు జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ మంగళవారం రాత్రి చంద్రబాబు ఆరోగ్యస్థితిపై అధికారిక నివేదికను పత్రికలకు విడుదల చేశారు. జైలు వైద్య అధికారులు, రాజమహేంద్రవరం జిజిహెచ్ వైద్యుల బృందం ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిందని ఈ నివేదికలో పేర్కొన్నారు. బ్లెడ్ ప్రెజర్- 130 / 80 ఎంఎంహెచ్‌జి, టెంపరేజర్ - నార్మల్, పల్స్ 68/మినిట్, రెస్పిరేటరీ రేట్ 12/మినిట్, ఎస్‌పిఒ2 - 97 శాతం, హార్ట్ - ఎస్1ప్లస్, ఎస్2ప్లస్, లంగ్స్- క్లియర్, ఫిజికల్ యాక్టివిటీ - గుడ్, వెయిట్ - 67 కేజీలు ఉన్నట్టు వివరించారు.

విసిటిపిఎల్ రెండోదశ ప్రారంభం

• రూ.633 కోట్లతో విస్తరణ • వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖపట్నం పోర్టు అథారిటీ (విపిఎ) హార్బర్‌లోని విశాఖ కంటైనర్ టెర్మినల్ ప్రయివేట్ లిమిటెడ్ (విసిటిపిఎల్) రూ.633 కోట్లతో చేపట్టిన రెండో దశ విస్తరణ పనులను దేశ ప్రధాని మోడీ మంగళవారం వర్చువల్‌గా ప్రారంభించారు. విసిటిపిఎల్ రెండో దశలో 2, 3, క్యూ 7, 8, డబ్ల్యుక్యు 6 బెర్తుల విస్తరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. విశాఖపట్నం పోర్టు అథారిటీకి సంబంధించిన ప్రతిష్టాత్మకమైన నాలుగు ప్రాజెక్టులను మోడీ ముంబయిలో జరుగుతున్న గ్లోబల్ మారిటైం సమ్మిట్ - 2023 వేదికగా వర్చువల్‌గా ప్రారంభించారు. విసిటిపిఎల్ ఫేజ్-2 ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రాజెక్టులను డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ అండ్ ట్రాన్స్‌ఫర్ (డిబిఎఫ్‌ఒటి) విధానంలో రూ.633 కోట్లతో విస్తరించనున్నారు.

ఇదేకాకుండా విశాఖ పోర్టు పరిధిలో పిపిపిలో చేపట్టే ఇక్యు 7, డబ్ల్యుక్యు 7, 8, డబ్ల్యుక్యు 6 బెర్తులను యాంత్రీకరించే పనిని రూ.655 కోట్లతో పోర్టు చేపట్టింది. వీటికీ మోడీ శంకుస్థాపన చేశారు.

విసిటిపిఎల్ రెండోదశ విస్తరణ పనులను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న మోడీ

వైజాగ్ పోర్టులోని 26 బెర్తుల్లో ఇప్పటికే 11 బెర్తులు పిపిపిలోకి వెళ్లగా తాజాగా 3 బెర్తులు వెళ్లిపోయాయి. పోర్టు కార్యకలాపాలన్నీ 'ల్యాండ్‌లార్డ్' కింద కన్వర్షన్ అయిపోవడం కొనసాగుతోంది. వర్చువల్ విధానంలో మోడీ ప్రారంభించిన ఈ ప్రాజెక్టులకు సంబంధించిన కార్యక్రమాన్ని విశాఖ కంటైనర్ టెర్మినల్ నుంచి సంబంధిత ఉద్యోగులు వీక్షించారు. కార్యక్రమంలో పోర్టు ట్రస్ట్ ఛైర్మన్ అంగముత్తు, విసిటిపిఎల్ అధినేత జేంబక్షి, బోత్రా తదితరులు పాల్గొన్నారు.

కుల గణనకు సీనియర్ ఐఎఎస్ అధికారులతో కమిటీ

- **నవంబర్ 15 తర్వాత ప్రక్రియ ప్రారంభం మంత్రి వేణు**

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

బిసిలతో పాటూ, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు విద్య, సంక్షేమం, వసతి వంటి అంశాల్లో ప్రాధాన్యత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టనుందని బిసి సంక్షేమం, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ తెలిపారు. కాకినాడలోని జడ్‌పి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కుల గణన జరిపించాలని ఏప్రిల్ 11న పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటన చేశారన్నారు. ఆ బాధ్యతను బిసి సంక్షేమ మంత్రిగా ఉన్న తనకు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీనియర్ ఐఎఎస్ అధికారులతో ఒక కమిటీ వేస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో కులగణనకు ఎటువంటి పద్ధతులు అనుసరించారో కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. అనంతరం నవంబర్ 15 తర్వాత కుల గణన ప్రక్రియ రాష్ట్రంలో ప్రారంభం కానుందని తెలిపారు. ఇందులో సచివాలయ ఉద్యోగులను భాగస్వాములను చేస్తామన్నారు. అంతకంటే ముందు వివిధ కుల సంఘాల నాయకులు, పెద్దలతో సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, అభిప్రాయాలను తెలుసుకుంటామని చెప్పారు. ప్రత్యేకంగా ఇ-మెయిల్‌ను ఏర్పాటు చేసి ప్రజల నుంచి సలహాలు, సూచనలను స్వీకరిస్తామన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కులగణనలో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని, అందులో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు.

ప్రముఖ రచయిత్రి విజయలక్ష్మి కన్నుమూత

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన రచయిత్రి చక్కిలం విజయలక్ష్మి (75) సోమవారం సాయంత్రం కర్నూలు జిల్లా కేంద్రం వెంకటరమణ కాలనీలో తుదిశ్వాస విడిచారు. కర్నూలు జొహరాపురం శ్మశాన వాటికలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరికి ఇద్దరబ్బాయిలు. కర్నూలు నగరంలో రుక్మిణమ్మ, కృష్ణమూర్తి దంపతులకు 1948లో విజయలక్ష్మి జన్మించారు. స్థానిక బాలికోన్నత పాఠశాలలోనే సెవెన్త్ ఫారం పూర్తి చేశారు. పారిశ్రామికవేత్త శ్రీనివాసరావును వివాహమాడారు. ఇప్పటివరకు ఆమె రాసిన 60కు పైగా కథలు ప్రచురితమయ్యాయి. 14 నవలలు రాసి తెలుగు నవలాసాహిత్యంలో నవలారాణిగా పేరొందారు. కర్నూలు జిల్లా చరిత్రను ఆంధ్రభూమి దినపత్రికలో ధారావాహికగా ప్రచురించారు. ఫెమినిస్టు దృక్పథం కలిగినప్పటికీ మానవసంబంధాలను ప్రేమించే రచయిత్రిగా ఆమె రచనలు ఉంటాయి.

పలువురు సంతాపం

భౌతికకాయాన్ని సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎంపి బసవరాజు, కోశాధికారి అయ్యన్న సందర్శించి నివాళులర్పించారు. నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కావెం సుబ్బలక్ష్మమ్మ, ఉపన్యాసకులు దండెబోయిన పార్వతీదేవి, రచయిత గొరెడ్డి హరిచంద్రారెడ్డి , చంద్రశేఖకల్కూ, జెఎస్‌ఆర్‌కెశర్మ, కవులు, రచయితలు తదితరులు సంతాపం ప్రకటించారు.

జిసిసి వెబ్‌సైట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

గిరిజన సహకార సంస్థ (జిసిసి) వెబ్‌సైట్‌ను (www.apgirijan.com) రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర మంగళవారం గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనులు, వినియోగదారులు, ఉద్యోగులకు అవసరమైన శీఘ్ర సేవలు, సమగ్ర సమాచారాన్ని అందించడంతో పాటు జిసిసి సహజ ఉత్పత్తుల మార్కెట్‌ను మరింత విస్తృతం చేసేందుకు ఈ వెబ్‌సైట్ దోహదపడుతుందన్నారు. జిసిసి 2022-23లో తన ప్రధాన కార్యకలాపాల ద్వారా రూ.494.25 కోట్లను గిరిజన ఆర్థిక వ్యవస్థలోకి పంపిందని చెప్పారు. రూ.75.56 కోట్ల అటవీ, వ్యవసాయ ఉత్పతులను కొనుగోలు చేసినట్టు తెలిపారు. జిసిసి ప్రగతిలో భాగస్వాములైన ఉద్యోగులు, సిబ్బందిని అభినందించారు. జిసిసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ కుమార్ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో జిసిసి అందిస్తున్న సేవలు, ఖర్చు పెడుతున్న నిధులు, ప్రణాళికలు, ఫలితాలు వంటి వివరాలు అన్ని గణాంకాలతో సహా వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. జిసిసి సహజ ఉత్పత్తులను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ వెబ్‌సైట్‌తో అనుసంధానించామని చెప్పారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దాండే, డైరెక్టర్ జె.మురళి, ట్రైకార్ ఎమ్‌డి రవీంద్రబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ చీఫ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిఒఎం లాభాల్లో 72 శాతం వృద్ధి

పూణె : ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) మెరుగైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 72 శాతం వృద్ధితో రూ.920 కోట్ల నికర లాభాలు సాధించింది. నిర్వహణ లాభాలు 31 శాతం పెరిగి రూ.1,920 కోట్లుగా నమోదయ్యాయి. వడ్డీయేతర ఆదాయం 33 శాతం ఎగిసి రూ.668 కోట్లకు చేరగా.. నికర వడ్డీ ఆదాయం 3.89 శాతం పెరిగింది. మొత్తం ఆదాయం రూ.5,796 కోట్లుగా చోటు చేసుకుంది. స్థూల నిరర్థక ఆస్తులు 2.19 శాతానికి తగ్గగా.. నికర ఎన్‌పిఎలు 0.23 శాతానికి పరిమితమయ్యాయి.

దిగ్గజ ప్రయివేటు బ్యాంక్‌లపై ఆర్‌బిఐ కొరడా

- **ఐసిఐసిఐ బ్యాంక్, కొటాక్ మహీంద్రాకు జరిమానా**
- **నిబంధనల అమల్లో విఫలం**
- **బ్యాంక్ డైరెక్టర్లకు సులభంగా రుణాలు..!**

ముంబయి : ప్రయివేటు రంగంలోని విత్త సంస్థలు నిబంధనల అమల్లో విఫలమవుతున్నాయి. ఇటీవల పేటియం పేమెంట్ బ్యాంక్‌కు జరిమానా విధించిన రిజర్వ్ బ్యాంక్.. తాజాగా ఐసిఐసిఐ బ్యాంక్, కొటాక్ మహీంద్రా బ్యాంక్‌లపై కొరడా ఝులిపించింది. ఈ రెండు దిగ్గజ ప్రయివేటు విత్త సంస్థలు రెగ్యులేటరీ నిబంధనలు పాటించడంలో విఫలం అయినందుకు మంగళవారం భారీ జరిమనా విధించింది. ఐసిఐసిఐ బ్యాంక్‌కు రూ.12.19 కోట్లు, కొటక్ మహీంద్రా బ్యాంక్‌కు రూ.3.95 కోట్లు చొప్పున జరిమానా వేసింది. "బ్యాంకింగ్ నియంత్రణ చట్టం-1949లోని సెక్షన్ 20, సబ్ సెక్షన్ (1), సెక్షన్ 6లోని సబ్ సెక్షన్ (2), సెక్షన్ 8 ప్రకారం రుణాల అడ్వాన్స్‌లు, ఇతర చట్టబద్ధమైన నిబంధనల అమలులో ఐసిఐసిఐ బ్యాంకు విఫలమైంది. బ్యాంకు డైరెక్టర్లలో ఇద్దరికి గల కంపెనీలకు రుణాలు మంజూరు చేయడంలో నిబంధనలను ఉల్లంఘించింది." అని ఆర్‌బిఐ వెల్లడించింది.

"బ్యాంకులకు ఔట్ సోర్సింగ్ సర్వీసులు అందిస్తున్న సంస్థల ప్రవర్తనా నియామవళి, మార్గదర్శకాలను కొటక్ మహీంద్రా బ్యాంక్ విస్మరించింది.. తమ సర్వీస్ ప్రొవైడర్ పనితీరుపై వార్షిక సమీక్ష నిర్వహించడంలోనూ కొటక్ మహీంద్రా బ్యాంక్ విఫలమైంది. రాత్రి ఏడు గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకూ కొటక్ మహీంద్రా బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సర్వీసులు అందించడంలో విఫలమైంది." అని ఆర్‌బిఐ తెలిపింది. రెగ్యులేటరీ నిబంధనలు పాటించనందుకు మాత్రమే రెండు బ్యాంకులకు జరిమానా విధించామని పేర్కొంది. ఖాతాదారుల లావాదేవీలకు ఈ జరిమానాలతో సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇటీవల పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కెవైసి నిబంధనలు ఉల్లంఘించడంతో ఆ సంస్థకు రూ.5.39 కోట్ల జరిమానా విధించిన విషయం తెలిసిందే.

పెళ్లయిన వారంలోపే వివాహిత మృతి

- **అల్లుడే చంపాడని తల్లిదండ్రుల ఫిర్యాదు**

ప్రజాశక్తి-పంగులూరు (బాపట్ల జిల్లా)

పెళ్లి అయిన వారం రోజులకే తమ కుమార్తె మృతి చెందడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. అనారోగ్యంతో మరణించడంతో వారిలో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. తమ కుమార్తెకు విషమిచ్చి అల్లుడే చంపారని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు, అధికారులు, వైద్యుల సమక్షంలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసుల వివరాల మేరకు.. బాపట్ల జిల్లా పంగులూరు మండలంలోని కల్లంవారిపాలెంకి చెందిన గిరిజన యువకుడు పాలపర్తి సాంబశివరావుకు, పల్నాడు జిల్లా నకరికల్లు గ్రామానికి చెందిన నాగమణి (26)కి ఈ ఏడాది ఆగస్టు 28న నకరికల్లులో వివాహమైంది. వీరిద్దరికీ ఇది రెండో పెళ్లి. పెళ్లయిన వెంటనే పెళ్లి కుమార్తె, పెళ్లి కుమారుడితో పాటు బంధువులందరూ కల్లంవారిపాలెం చేరుకుని.. ఫంక్షన్ చేసుకున్నారు. 31న మళ్లీ నకరికల్లు వెళ్లారు. నకరికల్లు వెళ్లిన దగ్గర నుంచి నాగమణికి వాంతులు కావడంతో ప్రాథమిక చికిత్స అందించారు. ఆ తరువాత నరసరావుపేటలో, తరువాత గుంటూరు హాస్పిటల్‌లో చూపించారు. ఎలుకల మందు తిన్నట్లు వైద్యులు తేల్చడంతో కాటూరి మెడికల్ హాస్పిటల్‌లో చేర్చారు. సెప్టెంబరు ఐదున ఆమె మృతి చెందారు. భర్త సాంబశివరావు స్వగ్రామం కల్లంవారిపాలెంలో అంత్యక్రియలు నిర్వహించారు. అయితే, ఎలుకలు మందు పెట్టి తమ కుమార్తెను అల్లుడే చంపారని, తన కుమార్తె మృతికి అల్లుడే కారణమని మృతురాలి తల్లిదండ్రులు సెప్టెంబరు 20న నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారు కేసును రేణింగవరం పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. పంగులూరు తహశీల్దార్ పద్మావతి, ఫోరెన్సిక్ నిపుణులు, వైద్యులు, సంబంధిత అధికారులు, మృతురాలి తల్లిదండ్రులు, బంధువుల సమక్షంలో మంగళవారం కల్లంవారిపాలెం హిందూ శ్మశానవాటిక నుంచి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.2178/2023/ఇ1 **ది. 17-10-2023**
నిట్ నెం.40/జే.టి.ఓ./2023-24

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద మొత్తము 07 పనులకు ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 07 నెం.లు **అంచనా వ్యయము : రూ.155.78 లక్షలు**
పని నెం.: 01 నుండి 07 లకు :

1. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.18-10-2023 ఉదయం గం.11.00 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.21-10-2023 ఉదయం గం.11.00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది : ది.21-10-2023 మధ్యాహ్నం గం.02.00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు. మొబైల్ నెం. 9849907303

ఇట్లు
సం/- XXXXXXX, కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

డిప్యూటీ సిఎం నారాయణ స్వామిపై ఫిర్యాదు

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం (చిత్తూరు జిల్లా)

నారా భువనేశ్వరి, లోకేష్, చంద్రబాబు నాయుడులపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ టిడిపి, జనసేన నాయకులు చిత్తూరు జిల్లా ఎస్ఆర్‌పురం పోలీసు స్టేషన్‌లో మంగళ వారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ థామస్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొన్నా యుగంధర్ మాట్లాడుతూ.. నారా, నందమూరి కుటుంబ సభ్యులపైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సభ్యత కాదని హితవు పలికారు.

కోర్టు చర్యల మేరకు నడుచుకుంటాం : మేరుగ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దళితుని హత్యకేసులో అనంతబాబు పాత్రపై కోర్టులు తీసుకునే చట్టపరమైన చర్యల మేరకు నడుచుకుంటామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అనంతబాబు విషయంలో కోర్టు నిర్ణయమే తమ నిర్ణయమని తెలిపారు. 14 ఏళ్లు సిఎంగా వుండి దళితులకు చంద్రబాబు ఏమి చేశారో చెప్పాలన్నారు.

వాస్తవాలు తెలుసుకో

- **ఉండవల్లికి పట్టాభి కౌంటర్**

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

వాస్తవాలు తెలీకుండా మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్‌కుమార్ కోర్టులో చంద్రబాబుకు వ్యతిరేకంగా పిటిషన్లు వేస్తున్నారని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉండవల్లి వేసిన పిటిషన్ తాడేపల్లిలో సిద్ధం చేసినట్టుగా ఉందని విమర్శించారు. నేటికీ రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఉండగా అసలు లేవంటూ పేర్కొనడం సరికాదన్నారు. థర్డ్ పార్టీ ఆడిట్ చేసి అన్నీ పరిశీలిస్తే చాలా పరికరాలు మిస్ అయినట్టు కనుగొన్నారని, దీనిపై సిబిఐ విచారణ చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారన్నారు. ఇవేమీ చదవకుండా, నిజాలు తెలుసుకోకుండా హైకోర్టులో పిటిషన్ వేస్తారా ఉండవల్లీ? అని ఆయన ప్రశ్నించారు. విషయాలు సమగ్రంగా తెలుసుకుని పిటిషన్ వేస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో కులగణన చేపట్టాలి : గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కులగణన చేపట్టాలని, బిసి కులగణనతో సమాజంలో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా సమూల మార్పులు వస్తామని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిసిల కులగణనను వెంటనే చేపట్టాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే కులగణన ప్రాముఖ్యాన్ని వివరిస్తూ వివిధ అవగాహన కార్యక్రమాలు చేపడతామని రుద్రరాజు వివరించారు. ఈ నెల 21న కదిరి, నవంబరు 7న నంద్యాల, 9న విజయనగరం, 10న శ్రీకాకుళం, 11న విశాఖపట్నంలో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 30న నూతన కమిటీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో కార్యనిర్వాహక అధ్యక్షులు సుంకరి పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్రా-కుర్లా కాంప్లెక్స్, బంద్రా (తూర్పు), ముంబాయి-400051
కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్చ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అందేరి కుర్లా రోడ్డు, అందేరి తూర్పు, ముంబాయి--4000594.04
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, కనలె ప్లాజా, 82 రైల్వే లైన్స్, సోలాపూర్-413001

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత మరియు సహ రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	లక్ష్మీ లిలావతి చిలువూరి (రుణగ్రహీత), నాగదుర్గా ప్రసాద్ చిలువూరి (సహ రుణగ్రహీత), NHSHR00001246733.	ఫ్లాట్ నం.301, 4వ అంతస్తు, హసితా టవర్స్, డో నం.29, 13 63 ఎన్‌టిఎస్ 778, మూల్యాంకనం నం.22692ఎ, మున్సిపల్ ప్రస్తుత రెవెన్యూ వార్డ్ బ్లాక్ నం.8, విజయవాడ, కృష్ణా జిల్లా-520002, వార్డ్ నం.22, పాతది 26, కృష్ణా-521001 (రిఫ్.ఎల్ఎఎన్ నం.NHSHR00001246733). హద్దులు: ఉత్తరం: ఓపెన్ టూ స్కై, దక్షిణం: లిఫ్ట్ మరియు కామన్ కారిడర్, తూర్పు: ఓపెన్ టూ స్కై, పడమర: ఓపెన్ టూ స్కై, స్వాధీనత తేది: 16-అక్టోబర్-2023	10-04-2023 Rs. 44,68,127/-	సోలాపూర్-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : అక్టోబర్ 18, 2023
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు ఆఫీసు- ఇండియన్ రాయన్ కాంపౌండు, వెరవల్, గుజరాత్-362266
బ్రాంచి ఆఫీసు- జి.కార్పొరేషన్ టెక్ పార్కు, కాసరవాడవలి, ఘోడ్‌బందర్ రోడ్, థాణె-400607 (మహారాష్ట్ర)

డిమాండ్ నోటీసు
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1) క్రింద)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయ సేవలోని ప్రకటన.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిహెచ్ఎఫ్ఎల్)** నుండి రుణ సదుపాయం పొంది, తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందినందున, వారి రుణ ఖాతాలు ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కంపెనీ యొక్క పుస్తకాలలో **నాన్-పెర్ఫామింగ్ అసెట్స్**గా వర్గీకరించబడినవి. అందుకు తదుపరి, ఎబిహెచ్ఎఫ్ఎల్ అనునది ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సార్ఫసీ యాక్ట్) క్రింద సదరు రుణగ్రహీతల గతంలో తెలిసిన చిరునామాలకు **డిమాండ్ నోటీసులు** జారీచేసి, వారిని సదరు డిమాండ్ నోటీసుల్లో చూపినట్లుగా పై చెప్పిన మొత్తాల పై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితోపాటు పూర్తి **బకాయి మొత్తాలను** తిరిగి చెల్లించవలసిందిగా వారిని డిమాండ్ చేయబడుచున్నది. అయితే, ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సార్ఫసీ రూల్స్) యొక్క రూల్ 3 ప్రకారం, పత్రికా ప్రకటన విధానంలో కూడా మీకు డిమాండ్ నోటీసు జారీచేసి, తెలియజేయబడుచున్నది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత మరియు హామీదారు/ సహ-హామీదారుపేరు& చిరునామా & రుణ ఖాతా నం.	ఎన్‌పిఏ తేది	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తాలు/తేదీ నాటికి
1	**1. మందాడి శ్రీనివాసరావు,** ఫ్లాట్ నం. ఎఫ్ఎఫ్-3, మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.2, స్వర్ణ రెసిడెన్సీ, కానూరు గ్రామ పంచాయతి మరియు గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా, ఆం.ప్ర.-520007. **2. మందాడి శ్రీనివాసరావు,** డోర్ నం.4-173, జి. కొండూరు, కృష్ణ, ఆం.ప్ర.-521229. **3. సునీత మందాథి,** ఫ్లాట్ నం. ఎఫ్ఎఫ్-3, మొదటి అంతస్తు, ఫ్లాట్ నం.2, స్వర్ణ రెసిడెన్సీ, కానూరు గ్రామ పంచాయతి మరియు గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా, ఆం.ప్ర.-520007. **2. సునీత మందాథి,** డోర్ నం.4-173, జి. కొండూరు, కృష్ణ, ఆం.ప్ర.-521229. **రుణ ఖాతా నం.** LNVIJ0HL-05180006958 & LNVIJ0HL-05180006963	08.10.2023	13.10.2023	**రూ.26,40,067.16 పై.లు** (రూపాయలు ఇరువై ఆరు లక్షల నలభై వేల అరవై ఏడు మరియు పదహారు పైసలు మాత్రమే) మరియు **10.10.2023** వరకు అసలు బకాయి ఏరియర్స్ రూపేనా (సంభవించు ఆలస్యపు చార్జీలతోకలిపి).

(స్థిరాస్తి వివరణ) తాకట్టుపెట్టిన స్థిరాస్తులు: కానూరు గ్రామ పంచాయతి, పెనమలూరు మండలం, పటమట సబ్-రిజిస్ట్రీ, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-520007 యొక్క ఫ్లాట్ నం.2, ఆర్.ఎస్.నం.156/1ఎ, అసెస్మెంట్ నం.1092, డోర్ నం.2-604 లో 397చ.గ.ల (331-94చ.మీ.)ల పూర్తి విస్తీర్ణంలో 32చ.గ.లు (26-755చ.మీ.)ల విస్తీర్ణపు విడదీయలేని భాగం, స్వాం రెసిడెన్సీ యొక్క మొదటి అంతస్తులో ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-3 గల సైటు యొక్క మొత్తం భాగం. మరియు **సరిహద్దులు: తూర్పు:** ఉమ్మడి కారిడార్, **పడమర:** ఒపెన్ టు స్కై, **ఉత్తరం:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నం.ఎఫ్ఎఫ్-1 తో జాయింట్ గోడ.

ఇందుమూలంగా ఈ నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా బకాయి మొత్తాలను దానిపై తదుపరి వడ్డీ ప్లస్ ఖర్చులు, చార్జీలు, వ్యయాలు మొ॥వాటితోసహా మాకు చెల్లించవలసిందిగా ఇందు పేర్కొన్న రుణగ్రహీతను కోరబడుచున్నది, విఫలం చెందిన ఏదైతే, ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ ది సెక్యూరిటీ ఇంటరెస్ట్‌తో స్వాధీనంచేసుకొనుటతో ఆపకుండా, పూర్తిగా మీ బాధ్యత పైననే సెక్యూర్డ్ అసెట్‌ను విక్రయించుట జరుగుతుంది.
సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి గమనించండి: కంపెనీ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పై చెప్పిన సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల రూపేనా మీరు బదిలీచేయలేరు. ఈ విషయంలో, సార్ఫసీ యాక్ట్ యొక్క సెక్షన్ 29 మరియు/లేదా ఏదేని ఇతర నియమాల క్రింద దిగువ ఇవ్వబడిన పెనల్ నియమాలను మీరు ఉల్లంఘించలేరు.
దయచేసి గమనించండి: సెక్యూరిటీ అసెట్ అమ్మకం లేదా బదిలీ కొరకు నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయమునైనా ఎబిహెచ్ఎఫ్ఎల్‌చె వెచ్చించిన అన్ని ఖర్చులు, చార్జీలు మరియు వ్యయాలతోసహా ఎబిహెచ్ఎఫ్ఎల్ బకాయిలను ఒకవేళ మీరు చెల్లించినట్లైతే, ఎబిహెచ్ఎఫ్ఎల్ ద్వారా సెక్యూర్డ్ అసెట్ అమ్మకం లేదా బదిలీచేయబడదు. మరియు ఎబిహెచ్ఎఫ్ఎల్ చేత ఏవేని తదుపరి చర్యలు తీసుకోబడవు లేదా సెక్యూర్డ్ అసెట్ బదిలీ లేదా అమ్మకం జరుపబడదు.

తేది: 18.10.2023
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి
(ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank

శాఖా కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	ఆకర్ష్ ఎక్సిమ్, దేమెర సత్య ప్రణీత, డి.సతీష్, బి.నాగ పద్మ మరియు దెవెర అకర్ష్/ డో.నం.3-469, మూల్యాంకనం నం.469 ఆర్ఎస్.నం.249-3, విజయవాడ కృష్ణ ఆంధ్రప్రదేశ్ -521230/ 630655002210/ 630655002231/ 630605500761/ 630605500876	అంశం-1 : ఆస్తి చిరునామా : ఏ.పి.-521230, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆర్ఎస్‌నం.249-3, మూల్యాంకనం నం.469, డో.నం.3-469 వద్ద ఉన్న రెసిడెన్షియల్ ఆస్తి. ఉత్తరం: పి. హరి కి చెందిన ఆస్తి, దక్షిణం: కె.సురేష్‌కు చెందిన ఆస్తి, తూర్పు: పి.యామిని కి చెందిన ఆస్తి, పడమర: 60 అ.లు. వెడల్పు రోడ్డు. అంశం-2 : ఆస్తి చిరునామా : 2-7సి, పంచాయతీ కార్యాలయం రోడ్డు, ఖంబంపాడు, ఎ.కొండూరు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఏ.పి.-521227, ఉత్తరం: పి.లక్ష్మి బాయికి చెందిన ఆస్తి, దక్షిణం: కె.సురేష్ కి చెందిన ఆస్తి, తూర్పు : పి.యామనికి చెందిన ఆస్తి, పడమర: 60 అ.లు. వెడల్పు రోడ్డు. తో కలిసి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు అందులో ఫిక్చర్స్, ఫిట్టింగ్స్ మరియు అన్నీ ప్లాంట్ మరియు యంత్రాలు భూమికి జోడించబడి ఉంటాయి లేదా భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిషత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి. లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 12 అక్టోబర్ 2023	20-04-2023 Rs. 1,48,87,469.00/-	విజయవాడ

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 18 అక్టోబర్, 2023
ప్రదేశం : కృష్ణ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
విజయవాడ - గాంధీ నగర్ బ్రాంచ్, చిరునామా : 26-2-36, ఆంధ్ర రత్న రోడ్డు, గాంధీ నగర్, విజయవాడ - 520003. ఫోన్ : 0866-2571234 & Email Id: Iob1807@Iob.In

డిమాండ్ నోటీసు

1) సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 (రూల్సు) యొక్క 3(1) రూలుతో కూడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు-2002 (SARFAESI చట్టం) యొక్క 13(2) విభాగం ప్రకారం.
2) SARFAESI చట్టం ప్రకారం క్రింది సంతకందారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా మరియు నియమావళి యొక్క 3వ నియమంతో కూడిన 13(2) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు చట్టం 13(2) విభాగం ప్రకారం దిగువ జాబితాలో పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు (ఇప్పటి నుండి ఋణగ్రహీతలుగా పరిగణింపబడతారు)లు క్రింద తెలిపిన వివరాలు ప్రకారం నోటీసులో తెలుపబడిన మొత్తములను నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
సదరు నోటీసులు బట్వాడా కాకుండా పోస్టల్ అథారిటీ వారిచే తిరిగి వచ్చినవి లేదా ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు స్వీకరించినట్లు ధృవీకరించ లేదు. కనుక డిమాండ్ నోటీసు ప్రచురణను విస్తృతపరమైన హెచ్చరిక నిమిత్తం బ్యాంకు చేపట్టినది. సదరు చట్టం ప్రకారం సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణముల యందు ఈ నోటీసులను దిగువ సంతకందారు అతికించినారు. సదరు నోటీసు కాపీలు దిగువ సంతకందారుని వద్ద లభిస్తాయి మరియు ఈ నోటీసు కాపీలను పొందగోరిన సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు దిగువ సంతకందారు నుండి ఏపనిదినమునైనా సాధారణ ఆఫీసు వేళలలో పొందవచ్చును.
3) పై నేపథ్యం (అంశము) ఆధారంగా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 దినములలోగా ఈ దిగువ సూచించిన మొత్తములు సదరు తేది నుండి ఋణం మరియు ఇతర డాక్యుమెంట్లు ప్రకారం చెల్లింపు చేయు తేది వరకు ఒప్పందపు రేట్ల ప్రకారం భవిష్యత్తు వడ్డీతో సహా **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారికి చెల్లించవలసినదిగా సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులను మరొకసారి ఈప్రకటన మూలముగా కోరటమైనది. ఋణబాకాయిలు తిరిగి చెల్లింపు చేయు నిమిత్తం సెక్యూరిటీగా దిగువతెలిపిన ఆస్తులను సంబంధిత ఋణగ్రహీతలు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారికి తనఖాపెట్టియున్నారు.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	బకాయి మొత్తం*	సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (సెక్యూరిటీ స్వభావం : హైపోథికేషన్/తనఖా)	డిమాండ్ నోటీసు తేది
ఋణగ్రహీత'లు: శ్రీమతి మట్టా హేమ దీపిక, భర్త: విజయ్ సామ్రాట్ (హౌసింగ్ లోన్ & ఆస్తిపై రుణం యొక్క ప్రధాన ఋణగ్రహీత మరియు తనఖాదారు), చిరునామా : డి.నెం.30-20/2-26, గీతామందిరం వీధి, విజయవాడ - 520002. **శ్రీ పంతగాని అలీవ్, తండ్రి : రమేష్ బాబు (ఆస్తిపై రుణం యొక్క సహ-ఋణగ్రహీత), చిరునామా :** ఇ.నెం.17-144, లక్ష్మీ నరసింహాపురం, వెంగలాయపాలెం, అంకిరెడ్డిపాలెం, గుంటూరు - 522005. **శ్రీ గుంటి గోపి, తండ్రి : జి. చిన్నీ (హౌసింగ్ లోన్ యొక్క సహ- ఋణగ్రహీత), చిరునామా :** ఫ్లాట్ నెం.303, సింధూజాస్ శ్రీహిత ఎన్‌క్లేవ్, వికాస్ హై స్కూల్ రోడ్డు, ప్రసాదంపాడు, విజయవాడ - 521108.	రూ. 28,03,360.29/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ఎన్‌పిఎ తేది : 31.12.2022	**తనఖా :** కృష్ణాజిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ పరిధిలో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, గుణదల సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ, సీతారామపురం, గీతా మందిరం వీధి, ఆర్.ఎస్.నెం.161/ఎ3, మున్సిపల్ వార్డు నెం.31, రెవెన్యూ వార్డు నెం.9, కొత్త అసెస్మెంట్ నెం.195415, డి.నెం.30-20/2-26 లోని 129.77 చ॥గ॥లు లేదా 108.50 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలంలో జి + 2తో గల ఆర్‌సిసి భవనం నివాస ఇంటి ఆస్తి. **హద్దులు : తూర్పు :** విశ్వనాథం కోటేశ్వరరావు గారి ఆస్తి - 36'-8", **దక్షిణం :** వాడపల్లి లక్ష్మి నమోరంజని గారి ఆస్తి - 31'-3", **పడమర :** గీతా మందిరం వద్ద గల మున్సిపల్ రోడ్డు - 35'-8", **ఉత్తరం :** ఎమ్. కోకిల శ్యామలాంబ గారి ఆస్తి - 33'-4".	27-09-2023

* పైన తెలిపిన తేది నుండి చెల్లింపుచేయు తేది వరకు అంగీకరించిన ఒప్పందపు రేట్ల ప్రకారం తదుపరి వడ్డీ / మిగిలినవి చెల్లించాలి.
4) పైన చెప్పినట్లుగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి చెల్లింపు చేయుటలో సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు విఫలమైనచో, **SARFAESI** చట్టం 13(4) విభాగం మరియు సదరు నియమావళి ప్రకారం **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారు పై సెక్యూర్డ్ ఆస్తులపై తగు చర్యలు చేపట్టెదరు మరియు అందుకు ఎదురయ్యే అన్ని ఖర్చులు మరియు పరిణామములకు సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు బాధ్యులగుదురు.
5) ఇంకను తెలియపరచునది ఏమనగా, చట్టంలోని 13వ విభాగంలోని ఉపవిభాగం (8) నియమములు క్రింద లభించే సంబంధిత కాలం పరిధిలో తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.
6) అలాగే **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా మార్గముల ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను మీరు బదిలీ చేయుట **SARFAESI** చట్టం ప్రకారం నిషేధించటమైనది. ఏ వ్యక్తి అయిన చట్టం లేదా నియమావళి లోని నియమాలను ఉల్లంఘించిన లేదా వ్యతిరేకతను ప్రోత్సహించిన సదరు చట్టంలోని 29వ విభాగం ప్రకారం జైలు శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుతుంది.

తేది : 16-10-2023, స్థలం : విజయవాడ **సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్**

సంపాదకీయం

అన్నదాతకు అశనిపాతం

వ్యాధిని గుర్తిస్తే దానికి ఏ మందు వేయాలో తెలుస్తుంది. గుర్తించడానికే నిరాకరిస్తే ప్రాణం మీదకు వస్తుంది. రాష్ట్రంలో కరువు పరిస్థితి అదేవిధంగా తయారైంది. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వ తీరు అన్నదాతకు ప్రాణ సంకటంగా మారింది.

ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభం నుంచి వానలు సక్రమంగా పడలేదు. ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా పడే ప్రమాదముందని భారత వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ హెచ్చరికలను పట్టించుకోలేదు. ఆగస్టులో వర్షాలు పడితేనే ఖరీఫ్‌లో పంటలు బాగా పండుతాయి. ఈ నెలలో వర్షాలు ముఖం చాటేశాయి. 20 రోజులు అంతకంటే ఎక్కువ చినుకుపడకుండా ఉంటే దాన్ని డ్రై స్పెల్ అంటారు. ఖరీఫ్‌కు కీలకమైన ఆగస్టు నెలలో 26 జిల్లాలకు గాను 16 జిలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. రాష్ట్రంలోని 679 మండలాలకు గాను 611 గ్రామీణ మండలాలున్నాయి. 400 మండలాల్లో డ్రై స్పెల్ ఏర్పడింది. సీజన్ ముగిసే సమయానికి 300 మండలాలకుపైగా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో 86 లక్షల ఎకరాలకు గానూ దాదాపు 60 లక్షల ఎకరాల్లో పంటలు వేయగా, వేసిన పంటలకు నష్టం జరిగింది. వర్షాలు లేక గిడసబారిపోవడమో, మాడిపోవడమో జరిగింది. కర్నూలు జిల్లాలో పత్తి, అనంతపురం జిల్లాలో వేరుశనగ బాగా దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల మొక్కజొన్న రెండోసారి వేయాల్సి వచ్చింది. తాగునీటికిసైతం కటకట ఏర్పడింది. సాగర్ నుంచి నీరు రాకపోడంతో మూడేళ్ల నుంచి పట్టించుకోని పట్టిసీమ ప్రాజెక్టు నుంచి కృష్ణా డెల్టాకు నీరివ్వాల్సి వచ్చింది. నీరు పూర్తిస్థాయిలో అందక పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ కోతలతో బోర్ల కింద పంటలూ ఎండిపోతున్నాయి. ఉత్తరాంధ్ర ఎక్కువగా వర్షాధారంపై ఆధారపడింది. సకాలంలో వర్షాలు కురవకపోతే పంటలు దెబ్బతినిపోతాయి. పెట్టిన పెట్టుబడులు అంతా వృథా అయి రైతు దివాళా తీసే పరిస్థితి. పల్నాడు, ప్రకాశం, నెల్లూరు మెట్ట ప్రాంతాల్లో వర్షాలు కురవకపోవడం, ప్రాజెక్టుల్లోనూ నీటి నిల్వలు అడుగంటిపోవడం వల్ల 30 లక్షల ఎకరాలు బీడుపడ్డాయి. వరి, పత్తి సాగు బాగా తగ్గింది. వేరుశనగ పంటలు దెబ్బతినిపోతున్నాయి.

సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఆ ఏడాది వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తాయి. ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులను సమాయత్తం చేస్తాయి. ఈ ఏడాది ఆగస్టు తరువాత ఉలవలు, అలసందలు, మినుములు, పెసలు, కందులు, కొర్రల విత్తనాలు రైతులకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఏడు జిల్లాల్లో 60 వేల క్వింటాళ్లు సేకరించాలని నిర్ణయించగా, సేకరించింది 20 వేల క్వింటాళ్లు. పంపిణీ చేసింది నాలుగు వేల క్వింటాళ్లు. ఇదీ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల సాగు ప్రణాళికల తీరు.

పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర ప్రయోజనాలు రైతులకు అందాలంటే ఇ-క్రాప్‌లో నమోదు తప్పనిసరి. టెక్నికల్ సమస్యల పేరుతో ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఈ ఏడాది కరువు ప్రాంతాల్లో 20 శాతం మాత్రమే ఇ-క్రాప్ నమోదైంది. ఇదే పద్ధతి కొనసాగితే రైతు తీవ్రంగా నష్టపోతాడు. డ్రైస్పెల్‌ను కాకుండా కేవలం ఒకటి రెండు రోజులు కురిసిన భారీ వర్షపాతాన్ని చూపి కరువును గుర్తించ నిరాకరించడం తగని పని. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై వెంటనే సమీక్షించి, కరువు మండలాలను ప్రకటించాలి. కరువును ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి. వ్యవసాయ పంట రుణాలను రీషెడ్యూల్ చేసి వడ్డీలు మాఫీ చేయడం, కరువు నివారణ చర్యలు చేపట్టడం, కరువు సహాయం కోసం కేంద్రప్రభుత్వం పైనా ఒత్తిడి తీసుకురావాలి. కేంద్రప్రభుత్వం కరువు పరిశీలనా బృందాలను పంపి రైతులను ఆదుకునేందుకు తోడ్పాటునందించాలి. కానీ, కేంద్రం ఆ పని చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తూ కూర్చొంది. ఈ రెండు ప్రభుత్వాలు అన్నదాత సహనాన్ని పరీక్షిస్తున్నాయి. రైతన్న కన్నెర్రజేస్తే ప్రభుత్వాలే తలకిందులవుతాయి. తస్మాత్ జాగ్రత్త.

మహనీయుల మాట



మంచి ఉద్దేశాలు కలవారు ప్రమాణాలు చేస్తారు. మంచి వ్యక్తిత్వం కలవారు మాత్రమే వాటిని నిలబెట్టుకుంటారు.

- ఎ.పి.జె అబ్దుల్ కలాం, భారత పూర్వ రాష్ట్రపతి.

అంతర్జాతీయం

ఇజ్రాయిల్ యుద్ధం : ఆజ్యం పోస్తున్న అమెరికా!



మంగళవారం నాడు అల్‌జజీరా వెల్లడించిన సమాచారం మేరకు హమాస్ దాడుల్లో 1,400 మందికి పైగా మరణించగా దానికి ప్రతిగా ఇప్పటి వరకు గత పదకొండు రోజుల్లో ఇజ్రాయిల్ మిలిటరీ దాడుల్లో గాజాలోని పాలస్తీనియన్లు 2,808 మంది మరణించారు. వారిలో మూడో వంతు మంది పిల్లలు. అయినా రక్తదాహం తీరలేదు. ఈ స్థితిలో హమాస్ దాడుల నుంచి ఆత్మరక్షణకు పూనుకోవటం ఇజ్రాయిల్‌కు ఉన్న హక్కు, దాని బాధ్యత అని నొక్కివక్కాణించేందుకు అమెరికా అధినేత జో బైడెన్ బుధవారం నాడు ఇజ్రాయిల్ వచ్చి కొన్ని గంటల పాటు అక్కడ గడపుతాడని తాజా వార్తలు. నిరంతరం మానవ హక్కుల గురించి ప్రపంచానికి బోధ చేస్తున్న అమెరికా నేత ఇజ్రాయిల్ గడ్డ మీద కూర్చొని ఇంకా కొట్టండి, చంపండి...అని గాక ఇంకా ఏం చెబుతాడో చూద్దాం.

ఎం. కోటేశ్వరరావు

"హంతకుల మీద ఈ రోజు మనం నెపం నెట్టకూడదు. మన పట్ల వారి తీవ్ర ద్వేషాన్ని ఎందుకు గర్హించాలి? ఎనిమిది సంవత్సరాలుగా గాజాలోని శరణార్థి శిబిరాలలో వారు కూర్చున్నారు. వారు, వారి తండ్రులు నివశించిన చోట వారి భూములు, గ్రామాలను వారి కళ్ళ ముందే మన ఎస్టేట్లుగా మార్చివేయటాన్ని వారు చూస్తున్నారు" ఈ మాటలు చెప్పింది జనరల్ మోషే డయాన్. నూటికి నూరు పాళ్లు యూదు దురహంకారే. 1948లో ఇజ్రాయిల్ మిలిటరీ పాలస్తీనా అరబ్బు ప్రాంతాల మీద జరిపిన దురాక్రమణ, హత్యాకాండకు నాయకత్వం వహించిన అధికారులలో ఒకడు. తరువాత మిలిటరీ ప్రధాన అధికారిగా పని చేశాడు. 1956లో పాలస్తీనా గెరిల్లాలు జరిపిన దాడుల తరువాత డయాన్ చేసిన వ్యాఖ్యలివి. తరువాత కాలంలో పాలస్తీనియన్లతో శాంతి పరిష్కారం కోరుకున్న కారణంగా అదే యూదు దురహంకారులు అతన్ని పక్కన పెట్టారు. ఈ రోజు హమాస్ చేసిన దాడులతో మొత్తం పాలస్తీనా వాసులను నిందిస్తున్న వారు అర్ధం చేసుకోవాల్సిన కీలక అంశం ఏమిటో డయాన్ చెప్పాడు.

పాలస్తీనా-ఇజ్రాయిల్ వివాదంలో ఒక యూదు దురంహంకారికి తెలిసిన మేరకు కూడా మధ్యవర్తిగా ఉన్న అమెరికా అర్థం కానంత అమాయకంగా ఉందా? 1948 నుంచి పాలస్తీనియన్ల ప్రాంతాలను ఆక్రమించి వారిని తరమివేయటంతో విదేశాల్లో శరణార్థులుగా, ఇజ్రాయిలీ పాలకులు బహిరంగ జైలుగా మార్చిన పాలస్తీనా ప్రాంతాలలో బందీల మాదిరి క్షణం క్షణం ఏం జరుగుతుందో తెలియని భయం, అనిశ్చితిలో బతుకుతున్నారు. మంగళవారం నాడు అల్‌జజీరా వెల్లడించిన సమాచారం మేరకు హమాస్ దాడుల్లో 1,400 మందికి పైగా మరణించగా దానికి ప్రతిగా ఇప్పటి వరకు గత పదకొండు రోజుల్లో ఇజ్రాయిల్ మిలిటరీ దాడుల్లో గాజాలోని పాలస్తీనియన్లు 2,808 మంది మరణించారు. వారిలో మూడో వంతు మంది పిల్లలు. అయినా రక్తదాహం తీరలేదు. ఈ స్థితిలో హమాస్ దాడుల నుంచి ఆత్మరక్షణకు పూనుకోవటం ఇజ్రాయిల్‌కు ఉన్న హక్కు, దాని బాధ్యత అని నొక్కివక్కాణించేందుకు అమెరికా అధినేత జో బైడెన్ బుధవారం నాడు ఇజ్రాయిల్ వచ్చి కొన్ని గంటల పాటు అక్కడ గడపుతాడని తాజా వార్తలు. నిరంతరం మానవ హక్కుల గురించి ప్రపంచానికి బోధ చేస్తున్న అమెరికా నేత ఇజ్రాయిల్ గడ్డ మీద కూర్చొని ఇంకా కొట్టండి, చంపండి...అని గాక ఇంకా ఏం చెబుతాడో చూద్దాం. త్రివిధ దళాలతో గాజా లోని సామాన్య పౌరుల మీద దాడులకు ఇప్పటికే సన్నాహాలు పూర్తి అయ్యాయి. బైడెన్ తిరిగి అమెరికా వెళ్లిన తరువాత విరుచుకుపడవచ్చు. ఈ పూర్వ రంగంలో మరోవైపున లెబనాన్-ఇజ్రాయిల్ సరిహద్దులో పరస్పరం దాడులకు దిగినట్లు, కొందరు మరణించినట్లు వార్తలు. రానున్న కొద్ది గంటల్లో ఇజ్రాయిల్ మీద ఆ ప్రాంతంలోని కొన్ని బృందాలు దాడులకు దిగవచ్చని ఇరాన్ విదేశాంగ మంత్రి చెప్పాడు. వివాదం మరింతగా ముదరకూడదని తాము కోరుకుంటున్నామని ఇరాన్ ఒక సందేశాన్ని పంపింది. అయితే గాజాలో పరిస్థితి దిగజారితే తాను జోక్యం చేసుకోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు కూడా వార్తలు. ప్రాంతీయ యుద్ధానికి దారితీస్తే పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా ఇరాన్ భాగస్వామి అవుతుందని కొందరు చెబుతున్నారు.

పాలస్తీనా విముక్తి కోసం పలు పద్ధతులలో పోరాడుతున్నవారు ఉన్నారు. హమాస్ సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకుంది. అదీ ఎప్పుడు? ఇజ్రాయిల్ ఆక్రమణలకు పాల్పడి అరబ్బుల తరిమివేత, హత్యాకాండను ప్రారంభించిన ఐదు దశాబ్దాల తరువాత. పాలస్తీనా ప్రాంతాలను అక్కడి జనాలకు అప్పగించి ఇజ్రాయిల్ తప్పుకుంటే సమస్య ఒక్క రోజులో పరిష్కారం అవుతుంది. అంతా అమెరికా చేతిలో ఉంది. ఐక్యరాజ్య సమితి తాను చేసిన తీర్మానాన్ని ఉల్లంఘించిన వారి మీద చర్యకు ఎందుకు ఉపక్రమించటం లేదు ? భద్రతా మండలి చేసే తీర్మానాన్ని ఇజ్రాయిల్ కు అనుకూలమైన అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వీటో చేస్తాయి. సాధారణ అసెంబ్లీ చేసే తీర్మానాలకు విలువ ఉండదు. నాలుగున్నర దశాబ్దాల తరువాత అమెరికా మధ్యవర్తిత్వంలో ఓస్లో ఒప్పందం కుదిరింది. ఆ మేరకు పాలస్తీనాలో పరిమిత అధికారాలున్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి, ఇజ్రాయెల్ తాను ఆక్రమించిన ప్రాంతాలను క్రమంగా ఖాళీ చేసి వెళ్లిపోవాలి. ఈ ఒప్పందాన్ని పాలస్తీనా విమోచనా సంస్థ (పిఎల్‌ఓ) చేసుకుంది. దాన్ని ఇతర పార్టీలు, సంస్థలు ఆమోదించలేదు. లొంగుబాటుగా వర్ణించాయి. వాటిలో హమాస్ ఒకటి. ఎందుకంటే దానిలో అసలు పాలస్తీనా దేశం అనే పదాలే లేవు. ఆ ఒప్పందాలు జరిగి మూడు దశాబ్దాలు గడచింది. మొత్తం మీద చూసినపుడు ఒక్క నిబంధనను కూడా అమలు జరపలేదు. ఆక్రమణల నుంచి ఇజ్రాయిల్ వైదొలగలేదు, పాలస్తీనాకు అప్పగించలేదు. ఆక్రమణలు ఇంకా పెరిగాయి. జెరూసలెం పట్టణాన్ని కూడా ఆక్రమించేందుకు పూనుకుంది. మధ్యవర్తిగా ఉన్న అమెరికా అమలు జరిపేందుకు ఒత్తిడి తేవటంమాని యూదుల పక్షాన నిలబడింది. ఓస్లో ఒప్పందంపై సంతకాలు చేసి దాన్ని అమలు జరిపేందుకు పూనుకోవాలి అని చెప్పిన ఇజ్రాయిల్ ప్రధాని యత్జిక్ రబిన్‌పై తీవ్రవాదులైన యూదు దురహంకారులు కుట్ర చేసి 1995లో హత్య చేశారు. ఎవరైనా అమలుకు పూనుకుంటే వారికి ఇదే గతి అన్న హెచ్చరికే అది.

ఇక హమాస్ తాజా దాడులకు ఎందుకు పాల్పడిందన్న అంశం మీద ప్రచారంలో ఉన్న కుట్ర సిద్ధాంతాలలో ఒకటేమిటంటే ఇజ్రాయిల్-సౌదీ అరేబియా మధ్య సయోధ్య కుదిర్చేందుకు అమెరికా చేస్తున్న యత్నాలను దెబ్బ తీసేందుకు అన్నది ఒకటి. పాలస్తీనా అరబ్బులకు మద్దతు ఇస్తున్న దేశాలలో సౌదీ ఒకటి. అది ఇజ్రాయిల్‌తో కుదుర్చుకొనే ఒప్పందాలకు ప్రాతిపదికలు ఏమిటో బహిర్గతం కాలేదు. మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం జెరూసలెంతో సహ పశ్చిమ గట్టు, గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ ఆక్రమించుకున్న ప్రాంతాలను పాలస్తీనాకు బదలాయిస్తేనే రెండు దేశాల మధ్య సాధారణ సంబంధాలను నెలకొల్పుకొనేందుకు అవకాశం ఉందని సౌదీ చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఇది ఉగ్రవాదులైన ఇజ్రాయిల్ మంత్రులు, యంత్రాంగానికి ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. దాడి జరిగిన ఐదు గంటల తరువాత మాత్రమే ఇజ్రాయిల్ భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఈ కుట్రను అర్థం చేసుకోలేని హమాస్ వచ్చిన అవకాశాన్ని దాడికి ఉపయోగించుకున్నట్లు కొందరు చెబుతున్నారు.

గాజాపై దాడికి ఇజ్రాయిల్ పూనుకున్న పూర్వరంగంలో పశ్చిమాసియాలో పర్యవసానాలు, చైనా పాత్ర గురించి కూడా విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. ఇజ్రాయిల్‌తో ఒప్పందాన్ని సౌదీ పక్కన పెట్టినట్లు, ఇరాన్‌తో సంబంధాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వార్తలు వెలువడ్డాయి. తాజా పరిస్థితికి బాధ్యత ఇజ్రాయిల్ దే అన్న సౌదీ, పరిణామాలను దగ్గరగా పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నది, హమాస్ చర్యను ఖండించలేదు. గతంలో ఇజ్రాయిల్‌ను హెచ్చరించినట్లు కూడా పేర్కొన్నది. ఈ స్పందన మీద అమెరికా మండిపడింది. తమతో సాధారణ సంబంధాలను కోరుకోవాలనుకొనే వారి నుంచి రావాల్సిన సాధారణ ప్రకటన ఇలా ఉండకూడదని వ్యాఖ్యానించింది. ఉప్పు-నిప్పుగా ఉన్న సౌదీ-ఇరాన్‌లను ఒక దగ్గరకు చేర్చి సంబంధాల ఏర్పాటుకు ఈ ఏడాది ఫిబ్రవరిలో చైనా మధ్యవర్తిత్వం వహించింది. బ్రిక్స్ కూటమి లోకి ఈజిప్టు, సౌదీ, యుఎఇ, ఇరాన్‌లను తెచ్చేందుకు కూడా చూస్తున్నది. ఈ పూర్వరంగంలో చైనా నుంచి దూరంగా జరిగితే పౌర అణు కార్యక్రమంలో భాగంగా ఒక విద్యుత్ కేంద్రాన్ని నిర్మిస్తామని అమెరికా ఇటీవల సౌదీకి ఒక బిస్కెట్ వేసింది. గత కొన్ని దశబ్దాలుగా అమెరికా మిత్ర దేశంగా ఉన్నప్పటికీ గతంలో అలాంటి ప్రతిపాదన చేయలేదు. ఇరాన్‌తో కుదిరిన మైత్రిని దెబ్బ తీసేందుకు పావులు కదుపుతోంది. మరోవైపున మధ్య ప్రాచ్యంలో తన పట్టు తగ్గలేదని, తనను ఎదిరిస్తే అంతు చూస్తానని బెదిరించేందుకు రెండు విమాన వాహక యుద్ధ నౌకలను, యుద్ధ ఓడలను ఆ ప్రాంతానికి పంపింది. ఉక్రెయిన్ సంక్షోభంలో తటస్థంగా ఉన్న మన దేశం ఇప్పుడు ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటించింది.

చైనా వైఖరిని ఇజ్రాయిల్, అమెరికా, ఐరోపా పశ్చిమ దేశాలు జీర్ణించుకోకపోగా మండిపడుతున్నాయి. తటస్థం అంటే ఇజ్రాయిల్ వ్యతిరేక వైఖరిని తీసుకోవటంగా చిత్రిస్తున్నాయి. అరబ్ దేశాల్లో తనకు అనుకూలమైన స్థితిని సృష్టించుకొనేందుకు చూస్తున్నదని, తన ప్రపంచ ఎజెండాను ముందుకు తీసుకుపోవటంలో ఇది భాగమని ఉక్రోషం వెల్లడిస్తున్నాయి. ఒకవైపున జనాలను వీధుల్లో హతమారుస్తున్నపుడు దాని గురించి మాట్లాడకుండా పాలస్తీనా ఏర్పాటు గురించి మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది జూన్‌లో పాలస్తీనా పాలనా మండలి అధ్యక్షుడు అబ్బాస్‌ను ఒక దేశాధినేత హోదాలో చైనా ఆహ్వానించింది. పాలస్తీనా పౌరుల న్యాయమైన జాతీయ హక్కులకు మద్దతు ప్రకటించింది. ఇదే సమయంలో ఇజ్రాయిల్ ప్రధానిని కూడా చైనా ఆహ్వానించింది. పాలస్తీనా పౌరుల హక్కులను హరించినందుకు గాను గతంలో దౌత్య సంబంధాలు పెట్టుకొనేందుకు నిరాకరించిన చైనా ఇటీవలి కాలంలో వైఖరిని మార్చుకొని అటు పాలస్తీనా ప్రతినిధులతో పాటు ఇటు ఇజ్రాయిల్‌తో కూడా సంబంధాలను నిర్వహిస్తున్నది. మరోవైపున చైనా మీడియాలో అమెరికా పాత్రను ఎండగడుతూ విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఒక వైపున అరబ్ దేశాలను ఇజ్రాయిల్‌కు దగ్గర చేసేందుకు, మరోవైపున యూదు దురహంకారులకు మద్దతు ఇస్తూ పాలస్తీనియన్ల మీద భరించరాని ఒత్తిడిని అమెరికా పెంచుతున్నదని, ఒకవైపు కొమ్ముకాస్తున్నదని పేర్కొంటున్నారు. చైనా పశ్చిమాసియా తాజా వివాదంలో తటస్థంగా ఉంది. ఉభయ పక్షాలు శాంతం వహించాలని కోరింది తప్ప హమాస్‌ను ఖండించలేదు. మావో కాలం నుంచీ పాలస్తీనా పక్షమే వహిస్తున్నది. ఆత్మ రక్షణ పేరుతో తన దాడులను ఇజ్రాయిల్ సమర్ధించుకుంటున్నది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ఫైజల్ బిన్ ఫర్హాన్‌తో మాట్లాడుతూ ఆత్మ రక్షణ పరిధికి మించి ఇజ్రాయిల్ చర్యలు ఉన్నాయి. అది అంతర్జాతీయ పిలుపులను వినాలి, గాజా పౌరులందరినీ శిక్షించాలని చూస్తున్న చర్యలను ఐరాస ప్రధాన కార్యదర్శి నిలిపివేయించాలని, స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పడాలని కూడా చైనా మంత్రి స్పష్టం చేశాడు. చైనా ఇస్తున్న గట్టి మద్దతు అరబ్ ప్రపంచంలో పాలస్తీనియన్లకు మరింత బలాన్ని ఇస్తుందని, అరబ్ దేశాలు వారి వైపున నిలిచే అవకాశం ఉందని, చైనా కోరుకుంటోంది కూడా అదేనని పరిశీలకులు భావిస్తున్నారు. ఉక్రెయిన్ సంక్షోభంలో కూడా తటస్థత అంటూ రష్యా దాడులను ఖండించలేదని మరోవైపున దానితో సంబంధాలను మరింతగా మెరుగు పరుచుకుందని పశ్చిమ దేశాల విశ్లేషకులు చైనా మీద మండిపడుతున్నారు.

★

సమస్య

ఇదేమి న్యాయం?

ఐ. వెంకటేశ్వర రావు

కస్తూరిబా గాంధీ పాఠశాల వ్యవస్థను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2004-2005లో ప్రారంభించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 352 కసూర్తిబా పాఠశాలలు పనిచేస్తున్నాయి. టీచింగ్ సిబ్బందిలో ప్రిన్సిపాల్, సిఆర్టి, పిజిటి (పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్), సిఆర్టి (ఉర్దూ), పిఈటి ఐదు కేడర్లు పనిచేస్తున్నారు. ప్రిన్సిపల్ కు రూ.27,755, సిఆర్టిలు, పిఈటి లకు రూ.21,755, పిజిటి లకు రూ.12,000 చెల్లిస్తున్నారు. ఈ వేతనాలు 2017-18 సంవత్సరం నుండి చెల్లిస్తున్నారు. వీరందరికీ మినిమమ్ టైమ్ స్కేలు (ఎంటిఎస్), కనీస వేతనాలు అమలు చేయాలని, రెగ్యులరైజ్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఈ కాలమంతా అనేక పోరాటాలు, ప్రాతినిధ్యాలు జరిగాయి. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ఈ పోరాటాలు, ప్రాతినిధ్యాల న్నింట్లోనూ పాల్గొన్నారు. ఎస్‌పిడి కార్యాలయాలు ముట్టడి కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ఇటీవల చర్చల సందర్భంగా మినిమమ్ టైమ్ స్కేలు వర్తింప చేయాలని, రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని సిఐటియు నాయకత్వం, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పట్టు పట్టినా బడ్జెట్ సరిపోదనే సాకుతో 23 శాతం వేతనాల పెంపుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఆ మేరకు ప్రభుత్వం 15.03.2023న ఉత్తర్వులు విడుదల చేసింది. ప్రస్తుత ఈ ఐదు కేడర్లకు గౌరవ భృతిని 23 శాతం పెంపుదల చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పిజిటిలకు కూడా ఆ మేరకు రూ.26,759 పెంచుతూ ఉతర్వులలో పేర్కొన్నారు. ఇంతవరకు రూ.12,000 తీసుకుంటున్న పిజిటిలు ఈ మేరకైనా పెరిగిందని ఊరట చెందారు.

ఇక్కడే అధికారులు, విద్యా మంత్రి మెలిక పెట్టారు. వారు ఇచ్చిన జీవోకే వింత వ్యాఖ్యానం చేస్తున్నారు. దాంతో పిజిటి లు మళ్ళీ మోసపోయామని ఆందోళన చెందుతున్నారు. నోటిఫికేషన్లో, ఉత్తర్వులలో పిజిటిలుగా పేర్కొంటూ, పార్ట్ టైం పిజిటీలు అని కూడా అంటున్నారు. జీవో ఎంఎస్ నెం-28 లోనూ, స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ మెమోలలోనూ పిజిటి అని పేర్కొంటూ రూ.26,759 గౌరవ భృతి పెంచినట్లు స్పష్టంగా పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో గత నెల రూ.26,759 జమ చేశారు. ఇది పిజిటి లకు వర్తించదని, రికవరీ చేయాలని మెలిక పెట్టారు. దీనితో కడుపు మండిన కస్తూరిబా పిజిటి లు, సిఐటియు, పిడిఎఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖా మంత్రి, ముఖ్య కార్యదర్శి, ఎస్‌పిడి లను ఇటీవల (అక్టోబర్ 12) కలిసి మాట్లాడారు. జీవో ఎంఎస్ నెం-28 (15.3.2023) నాటికి పొజిషన్లో ఉన్న క్యాడర్లలో పిజిటి లకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని జీవో చదివిన ఎవరికైనా అర్థం అవుతుంది. కానీ చర్చలలో విద్యాశాఖా మంత్రి, అధికారులు ఇప్పటికే పనిచేస్తున్న పిజిటి లకు ఈ పెంపుదల వర్తించదంటే ఆ జీవోలో అప్పటికే ఉద్యోగం చేస్తున్న పిజిటి లు ఎవరో సమాధానం చెప్పాల్సి వుంటుంది. 2023 మే నెలలో నోటిఫికేషన్ ఇచ్చి జులై నెలలో జాయిన్ అయిన కొత్త పిజిటి లకు మాత్రమే రూ.26,759 వర్తిస్తుందని వింత భాష్యం చెబుతున్నారు.

గత ఐదేళ్ల నుండి పని చేస్తూ జీతాలు పెంచాలని పోరాడుతున్న వారికి రూ.12,000 మాత్రమే చెల్లిస్తారట. ఇదే పిజిటి పోస్టుకు 2023 మే నెలలో నోటిఫికేషన్ ఇచ్చి జులై నెలలో కొత్తగా జాయిన్ అయిన వారికి నూతన వేతనాలు చెల్లిస్తారట. ఇదేమి న్యాయం? జీవోలో పిజిటి లు అని పేర్కొని మాటల్లో పార్ట్ టైం పిజిటి అని చెప్పి ఎంతో కొంత పెంచుతామని విద్యా శాఖా మంత్రి చెప్పడం ఏం న్యాయం అని ప్రశ్నించాము. రాష్ట్ర నోటిఫికేషన్ ద్వారా పరీక్ష పెట్టి, డెమో నిర్వహించి, మెరిట్ రోస్టర్ ఆధారంగా చేసిన నియామకాలకు మళ్లీ ఈ అధికారులే, మంత్రులే అధికారం మారితే అడ్డగోలు వాదనలు చేస్తున్నారు. ఇది కెజిబివి టీచర్ల తప్పు ఎలా అవుతుందని ప్రశ్నించాము. సమాన క్యాడర్లకు చెల్లించే దానికి భిన్నంగా రూ.12000 లకు అంతో ఇంతో పెంచి చెల్లిస్తామని చెప్పడం సహజ న్యాయం, సమాన వేతనం సూత్రానికి విరుద్ధం. ఈ విషయాలన్నిటినీ చర్చల సందర్భంగా విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, ఎస్‌పిడి లకు తెలియజేశాం. పిజిటి లకు రూ.26759 చెల్లించాలని విజ్ఞప్తి చేశాం. అమలు పరచాల్సిన విజ్ఞత వారిదే.

/వ్యాసకర్త శాసనమండలి సభ్యులు /

కవిత్వం

ప్రపంచ ఉగ్రవాది

ఇందుగలడందు లేడని
సందేహము వలదు
చక్రి సర్వోపగతుండు
'లోకార్థం' కోసం,
కొరియాలో ముప్పై లక్షలు
ఇరాక్ లో పదకొండు లక్షలు
వియత్నాం లో మూడు లక్షలు
ఆఫ్ఘన్ లో లక్ష
సిరియా లో ఆరు లక్షలు
ఇరాన్ లో పది లక్షలు
పాలస్తీనా లో రెండు లక్షలు
లిబియాలో ముప్పై వేలు
ఇంకా మరెన్నో లక్షల మంది
ప్రాణాలు హరించిన అమెరికా,
నాకెదురు నిలిస్తే
సద్దాం హుస్సేన్ లా ఉరి తీసేస్తాం
నజీబుల్లా ప్రభుత్వంలా కూల్చేస్తాం
సాల్వడార్ అలెండీలా చంపేస్తాం,
ఇలా ...
ఎందెందు వెతికినా
అన్నింటా నేనే
యుద్ధోన్మాది
ఆయుధాల వ్యాపారి
అంతర్జాతీయ ఉగ్రవాది
ప్రపంచ పోలీస్
ఖండాంతర వ్యాప్తి
పరమార్థం కోసం,
కుంపటులుంటేనే నా చలికి సెగ
యుద్ధాలుంటేనే నాకు నిద్ర
మీరు తన్నుకు చస్తేనే నాకు భోగం
మీకు అశాంతి
నాకు మాత్రం అదే శాంతి
మీకు సంక్షోభం
నాకు సంక్షేమం
నా పాత్ర లేకుండా యుద్ధమా?
మీకేమైనా డౌటా?
నా కంటే ఉగ్రవాది ఉంటారా?
నాదే అగ్ర రాజ్యం.

- ఎ. అజ శర్మ

★

సందర్భం

అందరినీ అలరించిన దసరా సాంస్కృతిక ఉత్సవాలు

కె. స్వరూపరాణి

దసరా ఉత్సవాలు అనేక రాష్ట్రాల్లో విభిన్న పద్ధతుల్లో జరుగుతాయి. నవరాత్రుల సందర్భంగా విజయవాడ లోని కనకదుర్గమ్మ గుడికి రాష్ట్ర నలుమూలల నుండి వేల సంఖ్యలో తరలివస్తారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన దసరా సందర్భంగా రెండు రోజుల పాటు సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలని, ప్రత్యామ్నాయ సంస్కృతిని ప్రోత్సహించాలని... మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ప్రోత్సాహంతో దసరా సాంస్కృతిక ఉత్సవాల నిర్వహణ కమిటీ ఏర్పడింది. విజయవాడ నగరంలోని మహిళా సంస్థలు, ప్రముఖులు, వ్యక్తులు ఇందులో భాగస్వాములయ్యారు.

మన రాష్ట్రం గొప్ప సంస్కృతికి నిలయం. కూచిపూడి, భరతనాట్యం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, తప్పెటగుళ్ళు, కర్ర సాము, డప్పుల నృత్యాలు, ధింసా వంటి కళారూపాలు ఉన్నాయి. ప్రతి ఒక్క కళకూ ఒక్కో విలక్షణ లక్షణం ఉంది. గతంలో పల్లెల్లో, పట్టణాల్లో పండుగలు, ఉత్సవాల సందర్భంగా కళా ప్రదర్శనలు ప్రదర్శిస్తుండేవారు. నాలుగు రోడ్ల కూడళ్లలో హరి కథ, బుర్రకథ, ఒగ్గు కథ, నాటకాలు ప్రదర్శించబడేవి. అనేక సామాజిక, రాజకీయ అంశాలపై కళా ప్రదర్శనలు ఇస్తుండేవారు. నాటి కళారూపాలు ప్రజలను చైతన్య పరిచేవిగా ఉండేవి. పాశ్చాత్య విష సంస్కృతి దిగుమతి అయిన తర్వాత మన సాంప్రదాయ కళలు కనుమరుగయ్యాయి. ఆ వృత్తిపై ఆధారపడి జీవించే వారి ఉపాధి పోయింది. సరళీకరణ విధానాల అమలు తర్వాత పెరిగిన జీవన వ్యయంతో బతుకుతెరువు కోసం ఉరుకులు, పరుగుల జీవితాలుగా మారిపోయాయి. పట్టణీకరణ పెరిగింది. సినిమాలు, సెల్ ఫోన్లు, పబ్బులు, క్లబ్బులు, బార్లు, డ్రగ్స్‌కు బానిసలవుతున్నారు. ఈ విష సంస్కృతి వల్ల బాలికలు-మహిళలపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు, ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. మహిళలకు భద్రత కరువవుతోంది. ఈ విష సంస్కృతి నుండి యువతను మంచి మార్గం వైపు మళ్లించాలి. అంతేగాక స్త్రీ, పురుష సమానత్వానికి సాంస్కృతిక రంగం ద్వారా కృషి చేయాలనే సంకల్పంతోనే దసరా ఉత్సవాల నిర్వహణ కమిటీ అధ్వర్యంలో కార్యక్రమాలు కోలాహలంగా జరిగాయి.

పి.బి సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థిని భాను, ప్రగతి స్వాగత నృత్యంతో అక్టోబర్ 10వ తేదీన ఘంటసాల సంగీత నృత్య కళాశాలలో సభ ప్రారంభమైంది. సృహప్తి సంస్థ ఆధ్వర్యంలో ప్రదర్శించిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌లో

30 మంది మహిళలు, యువతులు వందకు పైగా కళాకృతులను ప్రదర్శించారు. తదనంతరం కోలాటం, శాస్త్రీయ నృత్యం, జానపద నృత్యాలతో ఉత్సవాలు ఆద్యంతం ఉత్సాహపూరితంగా జరిగాయి. అనేక ప్రాంతాల నుండి 27 మహిళా కోలాట దళాలు మన సాంప్రదాయాలను గుర్తు చేస్తూ ప్రదర్శించారు. 'ఆధునిక నవదుర్గ'ల పేరుతో నలంద డిగ్రీ కళాశాల, శ్రీ దుర్గా మల్లేశ్వరి సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు చేసిన ప్రత్యేక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, ఆ తర్వాత కాలంలోనూ వీరోచితంగా పోరాడిన, పోరాడుతున్న వీరవనితలు ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రీబాయి పూలే, దుర్గాబాయి దేశ్‌ముఖ్, సరోజినీ నాయుడు, మల్లు స్వరాజ్యం, హేమలత లవణం, గౌరీ లంకేష్, బిల్కిస్ భానో, సాక్షి మాలిక్‌ల వేషధారణతో సభికులను ఆకట్టుకున్నారు. విజయవాడ నగరంలోని ఎనిమిది నృత్య అకాడమీల ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నృత్యాల పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. యువతీ, యువకులలో సృజనాత్మకతను వెలికి తీయటానికి ఇటువంటి సాంస్కృతిక ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని వక్తలు తెలిపారు. చలం, గురజాడ, కాళిదాసు, వీరేశలింగం వంటి మహనీయుల రచనలు, కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని, కళల ద్వారానే విజ్ఞానం పెరుగుతుందన్నారు. మహిళలను చైతన్య వంతులను చేసేందుకు, వారిలో ఉన్న కళా తృష్ణను బయటికి తీసేందుకు కృషి చేస్తున్న నిర్వహణ కమిటీకి అభినందనలు తెలిపారు.

/ వ్యాసకర్త దసరా ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్, ఎం.బి.వి.కె /

మా గొంతు నొక్కలేరు !

- ఎక్స్ ఖాతాల సస్పెన్షన్‌పై హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్, ఐఎఎంసి

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ ఉద్యమాలు జరిపే ప్రగతిశీల హిందువుల ఉద్యమానికి, వారి మద్దతుదారులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం భయపడుతోందని హిందూస్ ఫర్ హ్యూమన్‌రైట్స్ (హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్) పేర్కొంది. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన జారీ చేసింది. భారత్‌లో హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్‌కు సంబంధించిన ఎక్స్ ఖాతాను, వారి భాగస్వామి ఇండియన్ అమెరికన్ ముస్లిం కౌన్సిల్ (ఐఎఎంసి) ఖాతాను శనివారం నుంచి విత్‌హెల్డ్‌లో పెట్టారు. మోడీ ప్రభుత్వం నుండి వచ్చిన లీగల్ డిమాండ్ మేరకు ఈ చర్య తీసుకున్నట్లు తెలిపారు. అమెరికా కేంద్రంగా ఈ రెండు స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. వాస్తవాలు మాట్లాడటం, న్యాయం కోసం నిరంతరంగా పట్టుబట్టడమనేది బిజెపి ప్రభుత్వానికి కంటగింపుగా మారిందని హెచ్‌ఎఫ్‌హెచ్‌ఆర్ హెచ్చరించింది. విదేశాల్లో ఆసక్తి గల భాగస్వాముల సాయంతో మోడీ ప్రభుత్వం ఇతర దేశాల్లో కూడా అణచివేత చర్యలు చేపట్టేగల సమన్వయ ప్రణాళికను కలిగివుందని ఈ చర్యతో స్పష్టమైందని ఆ ప్రకటనలో పేర్కొంది. 2024 ఎన్నికలకు ముందు భారత్‌లో మోడీ ప్రభుత్వ ప్రజాస్వామ్యేతర విధానాలపై పోరాడేవారి వాణిని అణచివేసేందుకు ఈ చర్యలు ఉద్దేశించబడ్డాయని పేర్కొంది. హిందూత్వపై తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేసింది. మోడీ నిరంకుశ ప్రభుత్వంతో కుమ్మక్కై ఎలన్ మస్క్ పనిచేస్తున్నారని దీంతో స్పష్టమైందని ఐఎఎంసి మరో ప్రకటనలో పేర్కొంది.

పుతిన్‌కు సరైన ప్రత్యర్థే లేరు!

మాస్కో : వచ్చే ఏడాది అధ్యక్షుల ఎన్నికల నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎలాంటి పోటీని ఎదుర్కొనడం లేదని ఆయన ప్రతినిధి మంగళవారం స్పష్టం చేశారు. పుతిన్‌కు ప్రత్యర్థులు ఎవరూ లేరని అన్నారు. నాలుగుసార్లు అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన, కొద్ది కాలం ప్రధానిగా కూడా చేసిన పుతిన్‌కు వాస్తవానికి ఎలాంటి రాజకీయ వ్యతిరేకత వుండదు కూడా. 'మా దేశంలో అధ్యక్షుడు పుతిన్ నెంబర్ వన్ స్థానంలో వున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు' అని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ రష్యా వార్తా సంస్థలకు తెలిపారు. ప్రస్తుత తరుణంలో రష్యన్ సమాఖ్యలో ఆయనకు ప్రత్యర్థులెవరూ లేరనేది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు. రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారో లేదో ఇంకా అధికారికంగా ప్రకటించలేదు, ఈ ఏడాది చివరకు తెలిసే అవకాశం వుంది. ఎన్నికల్లో ఏ అభ్యర్థికీ 50శాతానికి పైగా ఓట్లు రాకపోతే రెండో రౌండ్ ఓటింగ్ నిర్వహిస్తారు.

న్యూస్‌క్లిక్‌లో పెట్టుబడులు ఓ కట్టుకథ

- చైనా నుంచి నిధులు రాలేదు
- నా విరాళాలు అన్నీ నా సొంత సంపాదనే
- భారత్ ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీయాల్సిన అవసరమే లేదు
- నాలుగు పేజీల లేఖను విడుదల చేసిన నెవెల్లి రాయ్ సింగమ్


నెవెల్లి రాయ్ సింగమ్

షాంఘై : న్యూస్‌క్లిక్‌పై దాడి కేసులో నిందితుడుగా ఢిల్లీ పోలీసులు చేర్చిన అమెరికా కోటీశ్వరుడు నెవెల్లి రాయ్ సింగమ్ తనపై ఎఫ్ఐఆర్‌లో చేసిన ఆరోపణలను తోసిపుచ్చుతూ నాలుగు పేజీల లేఖను మంగళవారం విడుదల చేశారు. పోలీసులు ప్రతి ఆరోపణను ఖండిస్తూ ఆయన వివరణ ఇచ్చారు. న్యూయార్క్ టైమ్స్‌లో వచ్చిన వ్యాసం తప్పుదారి పట్టించేదిగాను, పరోక్ష దాడికి ప్రేరేపించేదిగాను ఉందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం తాను షాంఘైలో నివసిస్తున్నానని, తాను పుట్టినప్పటి నుండి అమెరికన్ జాతీయుడిగా మాత్రమే వున్నానని పేర్కొన్నారు.

న్యూయార్క్ టైమ్స్‌లో వ్యాసం ప్రచురితమైన 12 రోజుల తర్వాత, ఢిల్లీ పోలీసులు రహస్యంగా ఎఫ్‌ఐఆర్‌ను రూపొందించారని ఆ లేఖ పేర్కొంది. అప్రతిష్టపాల్జేసే ఆరోపణలు, అభియోగాలు, తప్పుడు అంశాలతో నిండిన ఆ ఎఫ్‌ఐఆర్‌తో దాదాపు వందమంది జర్నలిస్టులను ఇంటరాగేట్ చేశారు. డజన్ల సంఖ్యలో అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఆ అరెస్టుల ప్రహసనం పూర్తయిన తర్వాత, ఎఫ్‌ఐఆర్‌ను వెల్లడించారు. అందులో తనతోపాటు చాలామందికి పరువు నష్టం కలిగించేలా ఆరోపణలు చేశారని ఆ లేఖలో నెవెల్లె రాయ్ పేర్కొన్నారు. భారత్‌తో తనకు గల సన్నిహిత సంబంధాలను ఆయన ఆ లేఖలో వివరించారు. 2000 ప్రారంభంలో భారత్‌లో తన ఐటి కంపెనీ థాట్ వర్క్స్ కార్యాలయాలను ప్రారంభించానని చెప్పారు. అనేకమంది భారతీయ సహచరులతో కలిసి పనిచేశానని గుర్తు చేసుకున్నారు.

ఈ ఏడాది జులై 22న అంటే న్యూయార్క్ టైమ్స్ వ్యాసం ప్రచురణ తేదీకంటే ముందుగానే వాస్తవ ఖండనలన్నింటినీ అందజేశానని, కానీ ఆ పత్రిక వాటిని ప్రచురించలేదన్నారు. పత్రికా స్వేచ్ఛ ప్రయోజనాలను న్యూయార్క్ టైమ్స్ దుర్వినియోగపరచిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ పత్రికకు అందచేసిన, వారు పట్టించుకోని అంశాలను ఈ లేఖలో వెల్లడించానన్నారు.

న్యూస్‌క్లిక్‌లో తాను పెట్టుబడులు పెట్టలేదని సింగమ్ స్పష్టం చేశారు. అలాగే చైనా నుండి, చైనా కమ్యూనిస్టు పార్టీ నుండి సహా ఏ దేశం లేదా రాజకీయ పార్టీల నుండి తనకెలాంటి నిధులు రాలేదని చెప్పారు. ఆ మేరకు వచ్చిన ఆరోపణలను ఖండించారు. తన కంపెనీని విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాలు, తన వ్యక్తిగత పొదుపు మొత్తాలు, తాను సంపాదించిందే తప్ప అదనంగా బయట నుండి వచ్చిన నిధులేవీ లేవన్నారు. ప్రతి ఏటా పన్నులు కూడా సక్రమంగా కడతానని కాబట్టి తన డబ్బుపై సందేహాలు అవసరమేమీ లేదని స్పష్టం చేశారు. చైనా టెలికం కంపెనీతో తనకు ముడిపెట్టడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించారు. ఎఫ్‌ఐఆర్‌లో ఆరోపించినట్లు తాను దిగ్భ్రాంతి చెందానన్నారు. పరోక్షంగా లేదా ప్రత్యక్షంగా వాటితో తనకెలాంటి సంబంధం లేదన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీతో ఏ విధంగానూ ఎలాంటి సంబంధాలు లేవన్నారు. వారి నుండి నిధులు గానీ, ఆదేశాలు గానీ తనకు రాలేదని, వాటిని ఎప్పుడూ కోరలేదన్నారు. అక్రమ రీతుల్లో నిధులను పంపించడం గానీ, ఏ చట్టాలను అతిక్రమించడం గానీ జరగలేదన్నారు. తన వద్ద వున్న డబ్బును చట్టబద్ధ మార్గాల్లో వినియోగించడం తన లక్ష్యమని చెప్పారు. ఆ లక్ష్య సాధనలో తాను ఏ నియమ నిబంధనలనూ అతిక్రమించలేదన్నారు. ప్రపంచంలో దారిద్ర్యాన్ని సమూలంగా శాశ్వతంగా నిర్మూలించేందుకు అంకితమైన ప్రాజెక్టులకు సాయపడాలన్నది తన కీలక లక్ష్యమన్నారు. భారత సమగ్రతను దెబ్బతీసేలా ఓపెన్ సోర్స్ మ్యాప్ ప్రాజెక్టును రూపొందించారని ఎఫ్‌ఐఆర్‌లో ఆరోపించారని, కానీ భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు విఘాతం కలిగించాల్సిన అవసరం కూడా తనకు లేదన్నారు.

దేశంలో 60 శాతం ప్రజలకు 'ఇండియా' ప్రాతినిధ్యం

- రాహుల్ గాంధీ

ఐజ్వాల్, హైదరాబాద్ బ్యూరో : ప్రతిపక్ష పార్టీల 'ఇండియా వేదిక' దేశంలోని 60 శాతం ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తోందని కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ తెలిపారు. ఇది బిజెపికి కంటే ఎక్కువేనని చెప్పారు. మిజోరం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో మంగళవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మిజోరంలో పట్టు సాధించడానికి రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన ఎంఎన్‌ఎఫ్, జెడ్‌పిఎంను బిజెపి ఉపయోగించుకుంటోందని రాహుల్ విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వృద్ధులకు నెలకు రూ.2 వేల పింఛన్, రూ.750కే గ్యాస్ సిలిండర్, పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. మతాలు, సంస్కృతులతో సంబంధం లేకుండా ప్రజలందరి స్వేచ్ఛ, సామరస్యం, రాజ్యాంగ విలువలను రక్షిస్తూ 'దేశం యొక్క ఆలోచన'ను 'ఇండియా' కూటమి కాపాడుతుందన్నారు. ఈశాన్య రాష్ట్రాలు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నుంచి దాడులను ఎదుర్కొంటున్నాయని, భారత్‌దేశం మొత్తాన్ని ఒకే సంస్థ పాలించాలని ఆర్‌ఎస్‌ఎస్ కోరుకుటుందని, దాన్ని తాము వ్యతిరేకిస్తామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. 40 అసెంబ్లీ స్థానాలున్న మిజోరంలో నవంబర్ 7న ఎన్నికలు జరగనున్నాయి.

నేడు వరంగల్‌కు రాహుల్, ప్రియాంక

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ బుధవారం తెలంగాణ రాష్ట్రం వరంగల్ పట్టణంలో పర్యటించనున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు రామప్ప ఆలయాన్ని సందర్శిస్తారు.

అనంతరం కాంగ్రెస్ బస్సు యాత్రను వారు ప్రారంభిస్తారు. కాంగ్రెస్ నాయకులతో కలిసి బస్సులోనే ములుగు చేరుకుంటారు. అక్కడ స్థానిక మహిళలతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటారు. తర్వాత భూపాలపల్లి పర్యటిస్తారు. రెండో రోజు గురువారం కరీంనగర్ జిల్లాలో, మూడో రోజు నిజామాబాద్ జిల్లాలో బస్సు యాత్ర కొనసాగనుంది.

రూ.25 లక్షల ఆరోగ్య బీమా, రాష్ట్రానికో ఐపిఎల్ టీమ్

- మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

భోపాల్ : మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మంగళవారం తన మేనిఫెస్టోను విడుదల చేసింది. మధ్యప్రదేశ్ పిసిసి అధ్యక్షులు కమల్‌నాథ్ విడుదల చేసిన ఈ మేనిఫెస్టో 106 పేజీలతో 59 వాగ్దానాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రజలందరికీ రూ.25 లక్షల చొప్పున ఆరోగ్య బీమా, ఒబిసిలకు 27 శాతం రిజర్వేషన్, రాష్ట్రానికో ఐపిఎల్ టీమ్ వంటి వాగ్దానాలు ఇందులో ఉన్నాయి. రైతులు, మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులతో సహా సమాజంలోని ప్రజలందరికీ వాగ్దానాలు చేసింది. 'మేం అధికారంలోకి రాగానే ప్రజలందరికీ రూ.25 లక్షల చొప్పున ఆరోగ్య బీమా కవరేజీని అందిస్తాం. ఇందులో రూ.10 లక్షల ప్రమాద కవరేజ్ కూడా ఉంటుంది' అని మేనిఫెస్టెను విడుదల చేస్తూ కమల్‌నాథ్ తెలిపారు. రాష్ట్రానికి ఒక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) టీమ్‌ను కూడా కాంగ్రెస్ హామీ ఇచ్చింది. రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ, మహిళలకు నెలకు రూ.1,500 సాయం కూడా వాగ్దానం చేసింది. రూ.500కే ఎల్‌పిజి సిలిండర్, ఉచిత పాఠశాల విద్య, ఒపిఎస్ పునరుద్ధరణ, యువతకు రెండేళ్లపాటు నెలకు రూ.1500 నుంచి రూ.3 వేల వరకూ నిరుద్యోగ భృతి కూడా కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేర్కొంది.

విజయవాడ లెనిన్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న సంగమం నేతలు

పాలస్తీనాపై దాడులను ఆపాలి

- సంగమం నేతల డిమాండ్
- విజయవాడలో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - విజయవాడ : పాలస్తీనాపై గత పది రోజులుగా ఇజ్రాయెల్ జరుపుతున్న సైనిక దాడులను ఆపాలని సంగమం నేతలు డిమాండ్ చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులను నిరసిస్తూ సంగమం పిలుపు మేరకు మంగళవారం రాత్రి విజయవాడ లెనిన్ సెంటర్‌లో ప్లకార్డులు, ఫ్లెక్సీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పాలస్తీనాపై అమెరికా అండతో ఇజ్రాయెల్ సాగిస్తున్న సైనిక దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగమం సభ్యులు, ప్రజాసంఘాల నేతలు పాలస్తీనాకు మద్దతు ప్రకటించారు. ఈ ప్రదర్శననుద్దేశించి దివికుమార్, బుడ్డిగ జమిందార్, ఇప్టూ ప్రసాద్, వెంకట రంగారెడ్డి, ముప్పాళ్ల భార్గవశ్రీ, మెడికో హష్మీ మాట్లాడారు. పాలస్తీనా భూభాగాన్ని అమెరికా అండతో ఆక్రమించి ఆ దేశ ప్రజలపై ఇజ్రాయెల్ సైనికదాడులు చేయడం దుర్మార్గమన్నారు. ఐక్యరాజ్య సమితి తీర్మానాల ప్రకారం పాలస్తీనాకు భూభాగాన్ని అప్పగించాలని డిమాండ్ చేశారు. హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా సామ్రాజ్యవాదులు చిత్రీకరించటాన్ని ఖండించారు. మతోన్మాద మోడీ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు మద్దతివ్వడం సిగ్గుచేటన్నారు. పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలంటే స్వతంత్ర, సార్వభౌమాధికార దేశంగా పాలస్తీనాను ప్రపంచం గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజారావు, మొహ్మద్ ఫరూక్, మొహ్మద్ సలీం, అబ్దుస్ సమద్, జి.వి.రంగారెడ్డి, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు జి.విజయ్ ప్రకాష్, సంగమం నాయకులు కె.ఉషా రాణి పాల్గొన్నారు.

మోడీ, పిచాయ్ భేటీ

న్యూఢిల్లీ: గూగుల్ సిఇవో సుందర్ పిచాయ్‌తో ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం ఆన్‌లైన్‌లో సమావేశమయ్యారు. పెట్టుబడుల గురించే వీరిరువురూ చర్చించుకున్నట్లు అధికారిక పత్రికా ప్రకటన తెలిపింది. ఈ చర్చ గురించి సుందర్ పిచాయ్ మంగళవారం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. భారతదేశంలో గూగుల్ ప్రాజెక్టుల గురించి 'అద్భుతమైన' చర్చ జరిగింది." అందుకు ప్రధాని నరేంద్ర మోడీకి కతజ్ఞతలు అని ఆ పోస్టులో పేర్కొన్నారు. భారతదేశంలో గూగుల్, జి-పే, యుపిఐ సేవల పరిధిని విస్తరించేందుకు ప్రయత్నాలు కొనసాగుతాయని పిచాయ్ పేర్కొన్నారు. గత వారంబిజెపి వ్యతిరేక వేదిక 'ఇండియా' గూగుల్, ఫేస్‌బుక్ వంటి కంపెనీలకు లేఖలు పంపింది. సోషల్ మీడియా, సెర్చ్ ఇంజన్ సర్వీసెస్‌లో బిజెపి, మిత్రపక్ష రాజకీయ పార్టీలకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నాయని, డిజిటల్ రంగంలో తటస్థత లేదని ఇండియా వేదిక విమర్శించింది. ఆ తరువాత కొద్ది రోజులకే మోడీ గూగుల్ సిఇవోతే భేటీ కావడం గమనార్హం.

ధరాఘాతం...?

(మొదటి పేజీ తరువాయి)

నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది.

ఎన్నికలపై ప్రభావం...?

కులం, మతం, అధికార పార్టీపై వ్యతిరేకత, నగదు పంపిణీ వంటి అంశాలు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తున్నప్పటికీ అధిక ధరల ప్రభావం కూడా ఎన్నికల ఫలితాలపై గణనీయంగా ఉంటోంది. దీనిని దృష్టిలో ఉంచుకునే కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు నెలవారి ఆర్థిక సాయం వంటి పథకాలను ప్రకటించింది. ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన విజయం వెనుక ఈ పథకాల ప్రభావం గణనీయంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే తాజాగా జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ బరిలో ఉన్న పార్టీలు పోటాపోటీగా పథకాలను ప్రకటిస్తున్నాయి. ఓటర్లు ఎటువైపు మొగ్గుతారో వేచి చూడాల్సి ఉంది.

CHANGE OF NAME

I, **SHAIK NAZIA** (Old Name), **W/o. SYED KALEEMULLAH**, Resident of D. No. 61-17-1127, Alinagar Mosque Street, old Guntur, Guntur-522 001, A.P., I have changed my name as **NAZIA TABASSUM** (New Name) **W/o. SYED KALEEMULLAH**, Hereafter my name is known as **NAZIA TABASSUM** (New Name) **W/o. SYED KALEEMULLAH**.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనములు శాఖ

నెం.13 (2)/టి.ఓ/2023-24, **టెండరు షార్ట్ నోటీసు** తేది: 12-10-2023

2023-24 సం.నకు రోడ్డు మరమ్మత్తులు నిమిత్తం మొత్తం 2 పనులకు అంచనా విలువ: రూ.46.30 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూల్ డౌన్లోడ్ చేసుకొనుటకు తేది: 21-10-2023, సా.3గం. నుండి. టెండర్లు అప్‌లోడ్ చేసుకొనులకు చివరి తేది: 28.10.2023, సా.3గం. వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్.0867-252500.

సం/-కార్యనిర్వాహక ఇంజనీరు,
(ర.భ) శాఖ, మచిలీపట్నం

DIPRNo.11282/CL/ADVT/1/1/2021-22

**GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE
DEBTS RECOVERY TRIBUNAL**
1st Floor, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

Case No. O.A. 754 / 2023

BETWEEN:
Union Bank of India, Vidhyadharapuram Branch, Vijayawada
Rep. by its Authorized Officer ... **Applicant Bank**
AND :
Kuppa Lakshmi Narayana and 4 others ... **Defendants**
To
5th Defendant : Maddi Nagaraju, S/o. Maddi Venkata Siva Rama Krihna Murthy, Hindu, aged 46, Employee, D.No. 14207/5, Lalitha Nagar, Beside Ram Mohan Enclave, Bhavanipuram, Vijayawada - 520012

SUBSTITUTED SERVICE OF SUMMONS TO THE DEFENDANT BY WAY OF PAPER PUBLICATION

1. Whereas, the applicant bank instituted an application under section 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against the Defendant for recovery of sum mentioned therein together with current and future interest, costs and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m, or at such time immediately thereafter according to the convenience of Tribunal **on 27-10-2023**.
2. If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
3. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader / Advocate duly instructed.
4. Take notice that in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this the 10th day of October, 2023.

**Signature of the Officer
Authorised to issue Summons**

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్
విజయవాడ - గాంధీ నగర్ బ్రాంచ్, చిరునామా : 26-2-36, ఆంధ్ర రత్న రోడ్డు, గాంధీ నగర్, విజయవాడ - 520003. ఫోన్ : 0866-2571234 & Email Id: lob1807@lob.In

డిమాండ్ నోటీసు

1) సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు-2002 (రూల్సు) యొక్క 3(1) రూలుతో కూడిన సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు-2002 (SARFAESI చట్టం) యొక్క 13(2) విభాగం ప్రకారం.
2) SARFAESI చట్టం ప్రకారం క్రింది సంతకందారు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా మరియు నియమావళి యొక్క 3వ నియమంతో కూడిన 13(2) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు చట్టం 13(2) విభాగం ప్రకారం దిగువ జాబితాలో పేర్కొనబడిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు (ఇప్పటి నుండి ఋణగ్రహీతలుగా పరిగణింపబడతారు)లు క్రింద తెలిపిన వివరాలు ప్రకారం నోటీసులో తెలుపబడిన మొత్తములను నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
సదరు నోటీసులు బట్వాడా కాకుండా పోస్టల్ అధారిటీ వారిచే తిరిగి వచ్చినవి లేదా ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు స్వీకరించినట్లు ధృవీకరించ లేదు. కనుక డిమాండ్ నోటీసు ప్రచురణను విస్తృతపరమైన హెచ్చరిక నిమిత్తం బ్యాంకు చేపట్టినది. సదరు చట్టం ప్రకారం సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు యొక్క చివరగా తెలిసిన చిరునామాల ఆవరణముల యందు ఈ నోటీసులను దిగువ సంతకందారు అతికించినారు. సదరు నోటీసు కాపీలు దిగువ సంతకందారుని వద్ద లభిస్తాయి మరియు ఈ నోటీసు కాపీలను పొందగోరిన సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు దిగువ సంతకందారు నుండి ఏపనిదినమునైనా సాధారణ ఆఫీసు వేళలలో పొందవచ్చును.
3) పై నేపథ్యం (అంశము) ఆధారంగా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 దినములలోగా ఈ దిగువ సూచించిన మొత్తములు సదరు తేది నుండి ఋణం మరియు ఇతర డాక్యుమెంట్లు ప్రకారం చెల్లింపు చేయు తేది వరకు ఒప్పందపు రేట్ల ప్రకారం భవిష్యత్తు వడ్డీతో సహా **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారికి చెల్లించవలసినదిగా సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులను మరొకసారి ఈప్రకటన మూలముగా కోరటమైనది. ఋణబాకాయిలు తిరిగి చెల్లింపు చేయు నిమిత్తం సెక్యూరిటీగా దిగువతెలిపిన ఆస్తులను సంబంధిత ఋణగ్రహీతలు **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారికి తనఖాపెట్టియున్నారు.

ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా	బకాయి మొత్తం*	సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (సెక్యూరిటీ స్వభావం : హైపోథికేషన్/తనఖా)	డిమాండ్ నోటీసు తేది
ఋణగ్రహీతలు మరియు తనఖాదారులు: శ్రీ వురిమి వెంకటేశ్వరరావు, తండ్రి : వెంకయ్య, చిరునామా : డి.నెం. 14-106, అంకమ్మ గుడి ఎదురుగా, ఫెర్రీ రోడ్డు, ఇబ్రహీంపట్నం, విజయవాడ - 521456. **శ్రీమతి వురిమి రమాదేవి,** భర్త : వురిమి వెంకటేశ్వరరావు, చిరునామా: కొత్త డి.నెం. 11-112, పాత డి.నెం. 14-106, అంకమ్మ గుడి ఎదురుగా, ఫెర్రీ రోడ్డు, ఇబ్రహీంపట్నం, విజయవాడ - 521456.	రూ. 17,40,360.80/- + వడ్డీ మరియు ఇతర ఖర్చులు. ఎన్‌పిఎ తేది : 31.12.2022	**తనఖా :** కృష్ణాజిల్లా (ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా), ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం గ్రామం, ఫెర్రీ రోడ్డు, ఆర్.ఎస్.నెం.207/2 లోని 168.80 చ॥గ॥లు లేదా 141.138 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో 461.64 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన, అసెస్మెంట్ నెం.4177, డోర్ నెం.14-106తో గల ఆర్‌సిసి భవనం. **హద్దులు : తూర్పు :** 30 లింకుల వెడల్పు రోడ్డు - 21'-0", **దక్షిణం :** కన్నా వెంకట శ్రీనివాసరావు గారి ఆస్తి - 72'-8", **పడమర :** రోడ్డు - 21'-0", **ఉత్తరం :** 30 లింకుల వెడల్పు రోడ్డు - 72'-8".	27-09-2023

* పైన తెలిపిన తేది నుండి చెల్లింపుచేయు తేది వరకు అంగీకరించిన ఒప్పందపు రేట్ల ప్రకారం తదుపరి వడ్డీ / మిగిలినవి చెల్లించాలి.
4) పైన చెప్పినట్లుగా ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారికి చెల్లింపు చేయుటలో సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు విఫలమైనచో, SARFAESI చట్టం 13(4) విభాగం మరియు సదరు నియమావళి ప్రకారం **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్** వారు పై సెక్యూర్డ్ ఆస్తులపై తగు చర్యలు చేపట్టెదరు మరియు అందుకు ఎదురయ్యే అన్ని ఖర్చులు మరియు పరిణామములకు సదరు ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు బాధ్యులగుదురు.
5) ఇంకను తెలియపరచునది ఏమనగా, చట్టంలోని 13వ విభాగంలోని ఉపవిభాగం (8) నియమములు క్రింద లభించే సంబంధిత కాలం పరిధిలో తమ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవలసినదిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.
6) అలాగే **ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు** వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా మార్గముల ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను మీరు బదిలీ చేయుట SARFAESI చట్టం ప్రకారం నిషేధించటమైనది. ఏ వ్యక్తి అయిన చట్టం లేదా నియమావళి లోని నియమాలను ఉల్లంఘించిన లేదా వ్యతిరేకతను ప్రోత్సహించిన సదరు చట్టంలోని 29వ విభాగం ప్రకారం జైలు శిక్ష మరియు / లేదా జరిమానా విధించబడుతుంది.

తేది : 16-10-2023, స్థలం : విజయవాడ **సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్**

కాగ్‌కు కేంద్రం సంకెళ్లు!

(మొదటి పేజీ తరువాయి)

నివేదికలు అందజేశారు. ఆయా ప్రభుత్వ సంస్థల్లో అవినీతి జరిగిందంటూ వెల్లడించిన ఆడిట్ అధికారులు కొద్ది రోజులకే బదిలీ అయ్యారు.

అవకతవకలు బయటపెడితే...

బదిలీ అయిన అధికారుల్లో దత్తప్రసాద్ సూర్యకాంత్ షిర్‌సాత్ ఒకరు. ఆయుష్మాన్ భారత్ - ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పనితీరుపై ఆడిట్ జరిపిన విభాగానికి ఆయన ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 28 రాష్ట్రాల్లోని 161 జిల్లాల్లో ఉన్న 964 ఆస్పత్రుల రికార్డులను ఆయన తనిఖీ చేశారు. 2.25 లక్షల కేసుల్లో ఆపరేషన్ చేసిన తేదీ కంటే ముందే డిశ్చార్జ్ చేసిన తేదీని నమోదు చేయడాన్ని ఆయన గమనించారు. వీటిలో 1.79 లక్షల కేసులు ఒక్క మహారాష్ట్రలోనే వెలుగు చూశాయి. ఆ రాష్ట్రంలో రూ.300 కోట్లకు పైగా దుర్వినియోగం జరిగింది. ఈ వ్యవహారాన్ని ఓ వెబ్ పోర్టల్ బయటపెట్టింది. చనిపోయిన వారి పేరిట కూడా లక్షలాది క్లయిములు వచ్చాయని తెలిపింది. లక్షన్నరకు పైగా నకిలీ లబ్దిదారులు నమోదయ్యారని తనిఖీల్లో తేలింది. జాతీయ రహదారి ప్రాజెక్టులపై ఆడిట్ చేసిన అతూర్వా సిన్హాకు కూడా బదిలీ బహుమతి లభించింది. ద్వారక ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టులో వ్యయాన్ని ఎక్కువ చేసి చూపారని తనిఖీలో తేలింది. ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ కిలోమీటరుకు రూ.18 కోట్లకు అనుమతి ఇవ్వగా దానిని పెంచి రూ.250 కోట్లు ఖర్చయిందని చూపారు. ఈ అంశాలను లేవనెత్తేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నించాయి కానీ ప్రభుత్వం తన వైఫల్యాలను అంగీకరించలేదు. ప్రభుత్వాన్ని దోషిగా నిలిపేందుకు మీడియా కూడా ఆసక్తి చూపలేదు.

అస్మదీయులకు అందలం

కాగ్‌లో మోడీ విధేయుడిగా పేరున్న గుజరాత్ కేడర్ అధికారి గిరీష్ ముర్ము తన బాస్‌కు వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు చూపవద్దంటూ సీనియర్ అధికారులను బెదిరించారు. దీనికి సంబంధించిన టేపు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయింది. గిరీష్ బెదిరింపులను అనేక మంది సీనియర్ అధికారులు బాహాటంగా బయటపెట్టినా ఆయనపై ఎలాంటి చర్యలు లేవు. గుజరాత్ అల్లర్లపై విచారణ జరిపిన నానావతి కమిషన్ ఎదుట సాక్ష్యమిచ్చిన అధికారులను కూడా ఆయన బెదిరించారు. దీనికి ప్రతిఫలంగా మోడీ ఆయన్ని జమ్ముకాశ్మీర్‌కు గవర్నరును చేశారు. ఆ తర్వాత కాగ్‌లో నియమించారు.

నయా ఫాసిజాన్ని ఎదిరిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కదుపుతుంటే, అక్కడ నెతన్యాహు ప్రభుత్వం ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని నిర్వీర్యం చేసేలా చట్టాన్ని తీసుకొచ్చిందని కరత్ పేర్కొన్నారు. నెతన్యాహు చర్యపై ఇజ్రాయిల్ ప్రజలు పెద్దయెత్తున వీధుల్లోకి వచ్చి నిరసన తెలియజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పాలస్తీనాకు అండగా నిలబడితే.. ఉగ్రవాదానికి మద్దతిచ్చినట్టుగా మోడీ ప్రభుత్వం వాదించడం సిగ్గుచేటు అన్నారు. . ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించినా, విమర్శించినా ఉగ్రవాది అని ముద్ర వేసి జైలులో పెడుతున్నారు. కాశ్మీరీయులపైన జర్నలిస్టులపైన,, ప్రతిపక్ష నేతలపైన తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, ఇటువంటి నయా ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా సిపిఐ(ఎం) పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా 1948లో రెండు దేశాల ఏర్పాటుకు సిపిఐ(ఎం) మద్దతు ఇస్తుందని అన్నారు. "పాలస్తీనీయుల పోరాటాన్ని యూదులకు ముస్లింలకు మధ్య పోరాటంగా ఇక్కడి వారి అనుచరులు చిత్రిస్తున్నారని, ఇది సరికాదని సిపిఐ(ఎం) బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం అన్నారు ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా యూదులతో సహా వివిధ విశ్వాసాలకు చెందిన ప్రజలు ర్యాలీ చేస్తున్నారు. స్వతంత్ర పాలస్తీనా డిమాండ్‌కు మద్దతిచ్చే హిందూ ప్రగతిశీల వాదులు ఇజ్రాయెల్ ప్రజల కంటే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ఇజ్రాయిలీయుల్లో చాలా మంది బహుళత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలస పాలన నుంచి భారత దేశ విముక్తి కోసం ఆనాడు కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు నిబద్ధతతో సాగించిన పోరాటాన్ని బిమన్ బసు గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారు. అటువంటి దఢ సంకల్పం ఈరోజు మళ్లీ అవసరమని ఆయన అన్నారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది) CIN : L65110TN2014PLC097792
నమోదిత కార్యాలయం: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హ్యారింగ్‌టన్ రోడ్, చెట్‌పట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000 ఫ్యాక్స్: +91 44 4564 4022.

IDFC FIRST Bank

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఏదైతే, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)** నుంచి దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు దిగువ తెలియపరిచిన సెక్యూర్డ్ లోన్స్‌ను తీసుకొని ఉన్నారు. రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు వారు వారి యొక్క ఆస్తులను తనఖా పెట్టి లోన్‌ను తీసుకున్నారు. వారు వారి యొక్క లోన్ అగ్రిమెంట ప్రకారం ఉన్న నియమాలు మరియు నిభందనలు పాటించడంలో విఫలమైనారు మరియు వారి యొక్క లోన్‌ను ఆర్‌బిఐ గైడ్ లైన్స్ ప్రకారం ఎన్‌పిఏ లుగా వర్గీకరించబడినాయి. వారు సదరు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)** బ్యాంకు వారికి బకాయి ఉన్న మొత్తంను నోటీసులో జారీ చేయబడిన విధంగా దిగువ టేబుల్‌లో వివరింపబడ్డాయి మరియు బకాయిల మీద తదుపరి వడ్డీ కూడా ఉంటుంది మరియు అదే కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తెలిపిన తేదీలలో ఆమోదించబడతాయి.

క్ర. సం	లోను అకౌంట్ నెం	లోను రకం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల యొక్క పేరు	సెక్షన్ 13(2) యొక్క నోటీసు తేది	సెక్షన్ 13(2) యొక్క నోటీసు ప్రకారం బకాయి మొత్తం	ఆస్తి యొక్క చిరునామా
1	35787550	ఆస్తి పై రుణం	1. పలెపోగు సావిత్రి, 2. పలెపోగు చిన్నబ్బాయ్	23.08.2023	INR 4,96,261.17/-	ఆంధ్రప్రదేశ్-522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మండలం, ఎస్ఆర్ఓ మరియు డిఆర్ఓ నరసరావుపేట యొక్క పరిధిలో, అంబేద్కర్ నగర్ వద్ద ఉన్న డాక్యూమెంట్ నం.372/2007, సర్వే నం.47-2ఎ, మూల్యాంకనం నం.1027001757, మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ డో నం.1-1-140/1, సైట్ మరియు ఇల్లు విస్తీర్ణం 242.00 చ.గ.లు లేదా 202.34 చ.మీ.లు మరియు హద్దులు: **తూర్పు: యెనిగండ్ల నాగేశ్వరరావు యొక్క ప్లాట్ నం.170, పడమర: వంగర నాగేశ్వరరావు యొక్క ప్లాట్ నం.168, ఉత్తరం: ఈ వైపు ప్లాట్ నం.124, దక్షిణం:ఈ వైపు బజార్.**
2	32854463	ఆస్తి పై రుణం	1. షేక్ బజీ, 2. షేక్ ఫాతీమున్నిసా	26.08.2023	INR 17,77,954.52/-	ఆంధ్రప్రదేశ్-521001, కృష్ణా జిల్లా, మచిలీపట్నం, కొజ్జిలిపేట వద్ద ఉన్న మూల్యాంకనం నం.1070020529, బేరింగ్ డో.నం.6/521, వార్డ్ నం.6 లో ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 120 చ.గ.లు మరియు హద్దులు: **తూర్పు: పువ్వుల రామహరి యొక్క కాంపౌండ్ గోడ, పడమర: పినపల జయ యొక్క సైట్ ఆస్తి మరియు మున్సిపల్ రోడ్డు ని చేరుకునే 4 అ.ల వెడల్పు ఉమ్మడి రహదారి, ఉత్తరం: సిద్దబత్తుల మహాలక్ష్మీ యొక్క గోడ, దక్షిణం: మస్జిద్ సైట్.**
3	61742277	ఆస్తి పై రుణం	1. చింత నరసింహారావు, 2. చింత మోహనరావు	26.07.2023	INR 5,94,717.70/-	ఆంధ్రప్రదేశ్-521001, ఎస్.ఆర్.ఓ మచిలీపట్నం పరిధిలో, కృష్ణా జిల్లా, మచిలీపట్నం, గంగానమ్మ గుడి వద్ద, పెద్దఉల్లింగపాలెం గ్రామం, బ్లాక్ నం.30, వార్డ్ నం.30, మూల్యాంకనం నం.1070034407, డోనం.30/719, ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్ మరియు ఖాళీ సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 103 చ.గ.లు మరియు హద్దులు: **తూర్పు: గడినాగేశ్వరరావు ఆస్తి, 19'-6", పడమర: రోడ్డు, 17'-6", ఉత్తరం: షెడ్యూల్ బి మరియు సి ఆస్తి, 49'-6", దక్షిణం: సిలార్ జాన్ మస్తాన్ ఆస్తి, 51'-0"**
4	34971903	ఆస్తి పై రుణం	1. జన్ను వెంకటేశ్వరరావు 2. జన్ను సాయి మనోహర్	22.03.2023	INR 4,44,582.48/-	ఆంధ్రప్రదేశ్-521366, కృష్ణా జిల్లా, పెడన గ్రామం మరియు మండలం వద్ద ఉన్న బేరింగ్ డో నం.4-311, వార్డ్ నం.4, ఆర్.ఎస్ నం.285-1 యొక్క మొత్తం ఆముక్క మరియు పార్సిల్ కొలిచే 225.9 చ.గ.లు లేదా 189.75 చ.మీ.లు మరియు హద్దులు: **తూర్పు: మస్జిద్ యొక్క సైట్, పడమర: జన్ను చంద్రయ్య యొక్క ఇల్లు, ఉత్తరం: నందమూరి బిక్షయ్య సైట్, దక్షిణం: వుతుకూరి సుబ్బారావు యొక్క సైట్ అదే విస్తీర్ణం మరియు ఈ ఆస్తి యొక్క 5 అ.ల వెడల్పు రహదారి.**
5	39266720	ఆస్తి పై రుణం	1. మహమ్మద్ సడికలి 2. ఫిజ్జా భాను	02.09.2023	INR 5,44,990.49/-	**షెడ్యూల్ ఎ:** మచిలీపట్నం ఎస్.ఆర్.ఓ యొక్క పరిధిలో, కృష్ణా జిల్లా, మచిలీపట్నం, ఒగిసిపేట, మున్సిపల్ వార్డ్ నం.26 వద్ద ఉన్న డోనం.29/254-1 లో ఆర్‌సిసి డాబా భాగం మరియు టిన్ షెడ్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ లో విస్తీర్ణం 81.30 చ.గ.లు మరియు హద్దులు: **తూర్పు: షెడ్యూల్ బి సైట్ దారి, పడమర: పట్టాన్ అబిద్దున్నిసా యొక్క సైట్, ఉత్తరం: షానాజ్ బేగం యొక్క ఇల్లు, సైట్ మరియు కాంపౌండ్ గోడ, దక్షిణం: షెడ్యూల్ సి యొక్క ఆస్తి.** **షెడ్యూల్ బి:** మచిలీపట్నం ఎస్.ఆర్.ఓ యొక్క పరిధిలో, కృష్ణా జిల్లా, మచిలీపట్నం, ఒగిసిపేట, మున్సిపల్ వార్డ్ నం.26 వద్ద ఉన్న సైట్ దారి యొక్క మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ లో విస్తీర్ణం 33.44 చ.గ.లు. 1/2 అవిభక్త వాటా లో విస్తీర్ణం: 16.72 చ.గ.లు మరియు హద్దులు: **తూర్పు: పాండురంగా రావు యొక్క కాంపౌండ్ గోడ, పడమర: షెడ్యూల్ ఎ సైట్ కొంత మేరకు, షాహ్నాజ్ బేగం ఇల్లు, కొంత మేరకు సైట్ మరియు కాంపౌండ్ గోడ, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: షెడ్యూల్ డి ఆస్తి.** **షెడ్యూల్ సి:** మచిలీపట్నం ఎస్.ఆర్.ఓ యొక్క పరిధిలో, కృష్ణా జిల్లా, మచిలీపట్నం, ఒగిసిపేట, మున్సిపల్ వార్డ్ నం.26 వద్ద ఉన్న ఖాళీ సైట్ మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 10.11 చ.గ.లు మరియు హద్దులు: **తూర్పు: షెడ్యూల్ డి సైట్, పడమర: పట్టాన్ అబిద్దున్నిసా యొక్క సైట్, ఉత్తరం: షెడ్యూల్ ఎ ఆస్తి, దక్షిణం: కొడాలి బసవ పున్నయ్య యొక్క సైట్** **షెడ్యూల్ డి:** మచిలీపట్నం ఎస్.ఆర్.ఓ యొక్క పరిధిలో, కృష్ణా జిల్లా, మచిలీపట్నం, ఒగిసిపేట, మున్సిపల్ వార్డ్ నం.26 వద్ద ఉన్న సైట్ యొక్క మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ విస్తీర్ణం 1.34 చ.గ.లు. 1/2 వ అవిభక్త వాటా లో విస్తీర్ణం 0.67 చ.గ.లు మరియు హద్దులు: **తూర్పు: మేకా పాండురంగా రావు యొక్క కాంపౌండ్ గోడ, పడమర: షెడ్యూల్ సి ఆస్తి, ఉత్తరం: షెడ్యూల్ బి సైట్ దారి, దక్షిణం: కొడాలి బసవ పున్నయ్య యొక్క ఇల్లు** మొత్తం షెడ్యూల్ విస్తీర్ణం 108.80 చ.గ.లు

మీకు తెలియజేయవలసినది ఏమనగా **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)** కు బకాయిలను చెల్లిచవలసిందిగా మరియు టేబుల్ లో చూపించిన దాని ప్రకారం కాంట్రాక్టువల్ రేటు ప్రకారం దాని యొక్క తేదీలతో పాటుగా ఇతర ఖర్చులు, చార్జీలు మరియు ఇతరమైనవి ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోగా చెల్లించవలెను., ఒక వేళ మీరు గనుక చెల్లించడంలో విఫలమైనచో దిగువ సంతకాదారుడు **SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 14 మరియు సెక్షన్ 13(4) ప్రకారం **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)** బ్యాంకు వారు వారి యొక్క ప్రక్రియ మొదలుపెడతారు. కనుక మీరు సెక్షన్ 13(13) ప్రకారం మీరు మీ యొక్క సెక్యూర్డ్ ఆస్తులను అమ్మడం/లీసు కు ఇవ్వడం గానీ లేదా ఇతర పనులు చేయడానికి మీకు అనుమతి లేదు.

సం/-
అదీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో కలవడమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడుతున్నది)

తేది: 18.10.2023
ప్రదేశం: కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్

మీకోసం

ఒక గ్లాసు గోరువెచ్చటి నీటిలో కొద్దిగా పటిక బెల్లం, నిమ్మరసం కలిపి తాగితే కఫం కరిగిపోయి పొడిదగ్గు తగ్గుతుంది.

జీవన సౌరభం

ధైర్యంగా వేసే ప్రతి అడుగులోనూ భయపెట్టే విమర్శలే వస్తుంటాయి. వింటూ ఆగిపోవడమా లేక వినకుండా సాగిపోవడమా అనేది నీ అడుగుల్లోనే ఉంటుంది.

మేమంతా ఒకటే ..!



కొమ్మల్లో కోయిల పాట
బెక బెకమని బాతుల బాట
జుమ్మనే తేనెటీగల మూట

గాండ్రించే పులుల వేట
రాగాల రామచిలుకల మాట
తూగే తుమ్మెదల తోట

కోనల్లో కోతుల ఆట
మా నివాసం అడవంట
మేమంతా ఒకటేనంట !

- బోనగిరి పాండురంగ

తేడాలు గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు బొమ్మల్లో ఐదు తేడాలు ఉన్నాయి. కనిపెట్టండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ



కె.భువనేశ్వరి,
10వ తరగతి,
జక్కాపూర్,
సిద్ధిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

దసరా బొమ్మల పాఠశాల

కలకత్తా నగరం దసరా ఉత్సవాలకు పెట్టింది పేరు. శక్తి స్వరూపానికి మారుపేరుగా మహిళను అమిత గౌరవంగా పూజించే ఆ సమాజంలో తరతరాలుగా దుర్గ విగ్రహాలు చేయడం ఆనవాయితీ. విగ్రహాల తయారీలో ఎంతోమంది సిద్ధహస్తులు అక్కడ ఉన్నారు. అయితే దుర్గ విగ్రహాలు చేయడానికి మాత్రం అక్కడ మహిళలకు అనుమతి లేదు. ఏళ్లకు ఏళ్లు ఇదే సాగుతోంది. అలా నగరంలో విగ్రహాలు తయారుచేసే కుమర్తులి ప్రాంతంలో పుట్టిన మాలాపాల్ ఆ ధోరణికి అడ్డుకట్ట వేసింది.

తండ్రి ఉన్ననాళ్లూ ఆమెను అటువైపుగానే రానీయలేదు. అన్నలు, తమ్ముళ్లు మాత్రం విగ్రహాల పనిలో తలమునకలయ్యేవారు. తాను కూడా విగ్రహాలు తయారుచేస్తానని ముందుకువచ్చిన ప్రతిసారీ 'ఇక్కడ నీకు పనిలేదు.. ఇంట్లో అంట్లు తోముకో' అని సమాధానం వచ్చేది. ఈ పనిని పురుషులు మాత్రమే చేయగలరు అన్న ధోరణే అక్కడ ఎక్కడ చూసినా కనిపించేది. అయినా మాల వెనక్కితగ్గలేదు. తన 14 ఏళ్ల వయసులో బొమ్మల తయారీకి సిద్ధమైంది. అయితే అప్పటికి ఆమె తండ్రి మరణించారు.

1985 నుండి తన ప్రయాణం ప్రారంభించిన మాల ప్రస్తుతం బొమ్మల తయారీ పాఠశాలనే నడుపుతున్నారు. 'బాల్యంలో నన్ను ఎందుకు అనుమతించడం లేదని తెగ ఆలోచించేదాన్ని. నాన్నను ఎదిరించే ధైర్యం లేదు. మేం ఉంటున్న ప్రాంతమంతా విగ్రహాలు తయారుచేసేవాళ్లు. ఎక్కడా మహిళలు కనిపించేవారు కాదు. నాకు చాలా ఆశ్చర్యంగా ఉండేది. ఒకపక్క శక్తిస్వరూపిణిగా మహిళను పూజించడం, మరోపక్క ఆమెను అశక్తురాలిగా పరిగణించడం అర్థమయ్యేది కాదు. అందుకే పట్టుదలగా బొమ్మలు తయారు చేయడం నేర్చుకున్నా' అంటూ బాల్యంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు.

పాఠశాల ప్రారంభం ఇలా..

'పాఠశాల ప్రారంభించాలన్నది నా లక్ష్యం కాదు. ఈ పని మహిళలు కూడా చేయగలరు అని మాత్రమే నిరూపించాలనుకున్నాను. పెళ్లయి, పిల్లలు పుట్టాక కూడా ఒక అభిరుచిగా, ఈ వృత్తిని కొనసాగించాను. అయితే యుక్తవయసు వచ్చిన నా కూతురు చదువు పూర్తి చేసి ఉద్యోగం చేయడానికి సిద్ధమైంది. నేను చేస్తున్న వృత్తిపై ఆమెకు అవగాహన కూడా లేదు. కనీసం దాన్ని ప్రోత్సహించే చొరవ కూడా ఎప్పుడూ చేయలేదు. అప్పుడు.. నా చిన్నతనంలో చూసిన మా ప్రాంతాన్ని మరొకసారి పరిశీలించాను. అక్కడ పనిచేస్తున్న వారంతా వయసుపైబడ్డ వారే. అంటే ఈ కళ ఇక్కడితో ఆగిపోతుంది. ఈతరం వాళ్లు ఇటువైపు కూడా చూడడం లేదు. ఈ పరిస్థితి నన్ను ఆందోళనకు గురిచేసింది. కళను బతికించుకోవాలంటే కొత్త తరాన్ని తయారుచేయాలి. అందుకు మొదటి అడుగు నేనే వేయాలని నిర్ణయించుకున్నాను.

ఇప్పుడు నేను ప్రారంభించిన పాఠశాలలో మూడు బ్యాచ్‌ల్లో 34 మంది విద్యార్థులు బొమ్మలు తయారుచేయడం నేర్చుకుంటున్నారు. విగ్రహాలు తయారుచేయడమే కాదు. రకరకాల జంతువులు, పక్షుల బొమ్మలు కూడా నేర్పిస్తాను. కళకు పరిమితులు లేవు. నేర్చుకుంటే ప్రతిఒక్కటీ సాధ్యమవుతుంది. ఇక్కడ బొమ్మలు తయారుచేసే పిల్లలు మట్టిముద్దలతో మొదలుపెట్టి వస్త్రాలు, నగలు వంటివి కూడా వారే స్వయంగా చేస్తారు' అంటున్న మాలా టెర్రకోట నగలు చేయడంలో సిద్ధహస్తులు.

పశ్చిమ బెంగాల్‌లో సుప్రసిద్ధ హస్తకళ టెర్రకోట నగలు. వాటిని తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తారు. ఈ కళలో కూడా మాల రాణిస్తున్నారు. ఆమె చేసిన నగలు కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ వంటి దేశాలకు ఎగుమతులు అవుతున్నాయి. 'నా దగ్గరకు వస్తున్న విద్యార్థులు 7, 8 ఏళ్ల వారే. వీళ్లల్లో ఎవరైనా భవిష్యత్తులో దీన్ని ఒక వృత్తిగా తీసుకుంటే నా లక్ష్యం నెరవేరినట్లే' అని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

వంకాయ ... ఆరోగ్యదాయిని!

వంకాయ కూరంటే చాలామందికి ఇష్టం. గుత్తొంకాయ కూర మీద ఏకంగా బోలెడు పాటలు ఉన్నాయి. రుచికి మాత్రమే కాదు, వంకాయలు తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు కూడా కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

- వంకాయల్లో విటమిన్ కె, విటమిన్ బి6, పొటాషియం, మాంగనీస్, ఫోలేట్, ఫైబర్ వంటి పోషకాలు ఉన్నాయి.
- వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉంటాయి. గుండె జబ్బులు రాకుండా ఉంటాయి..
- వంకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఉండే ఫ్రీరాడికల్స్‌ను నశింపజేసి క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా కాపాడుతాయి.
- వంకాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. సులువుగా బరువు తగ్గవచ్చు.
- వంకాయలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల కంటి సమస్యలు తగ్గడంతో పాటు కంటి చూపు మెరుగుపడుతుంది.
- ఎముకలు ధృడంగా తయారవుతాయి. ఎముకల సాంద్రత పెరుగుతుంది.
- చర్మాన్ని, జుట్టును, గోళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా వంకాయలు సహాయపడతాయి.
- వంకాయలోని ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ బీ3, బీ6, బీటా కెరోటిన్, యాంటీఆక్సిడెంట్లు తదితర పోషకాలు గుండెపోటు, స్ట్రోక్ ముప్పును తగ్గిస్తాయి.
- వంకాయలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తినగానే కడుపు నిండినట్లు ఉంటుంది.

అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే!

- ఇజ్రాయిల్ చర్యలపై ఐరాస హెచ్చరిక
- పదాతి దాడులకు సిద్ధమైతే ముందస్తు చర్యలు తప్పవన్న ఇరాన్
- నెతన్యాహుతో భేటీ కానున్న బైడెన్
- గాజాపై కొనసాగుతున్న దాడులు
- సరిహద్దు తెరిచేది లేదన్న ఇజ్రాయిల్

ఇజ్రాయిల్ దాడుల్లో కుప్పకూలిన అపార్టుమెంట్‌లో ఎవరైనా ఉన్నారేమోనని ఆందోళన చెందుతున్న పాలస్తీనా వాసులు

జెరూసలెం/ గాజా : ఇజ్రాయిల్, గాజాను దిగ్బంధించడం, పైగా గాజా ప్రాంతం నుండి ప్రజలందరినీ బలవంతంగా ఖాళీ చేయించడం అంతర్జాతీయ చట్ట నిబంధనలకు విరుద్ధమని ఐక్యరాజ్య సమితి మంగళవారం పేర్కొంది. ఇదిలావుండగా, అమెరికా అధ్యక్షుడు బైడెన్ బుధవారం ఇజ్రాయిల్‌లో పర్యటించనున్నారు. ఆత్మ రక్షణ కోసం ఇజ్రాయిల్ చర్యలు తీసుకునే హక్కు వుందని చెప్పడమే బైడెన్ పర్యటన ఉద్దేశం. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో ఆయన చర్చలు జరుపుతారు. ఆ తర్వాత జోర్డాన్ వెళ్లి అరబ్ నేతలతో చర్చలు జరుపుతారు. గాజాకు మానవతా సాయం వేగంగా అందడంపై చర్చిస్తారు. పాలస్తీనియన్లు ఊచకోతను తక్షణమే ఆపాలని ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని డిమాండ్ చేశారు. గాజాలో పాలస్తీనియన్లపై జరుపుతున్న నేరాలకు ఇజ్రాయిల్ అధికారులు విచారణను ఎదుర్కోనాలన్నారు. గాజాలో అత్యాచారాలను ఇజ్రాయిల్ ఆపకపోతే మరో షాక్‌వేవ్ రావడానికి సిద్ధంగా వుందని ఇరాన్ గార్డ్స్ కమాండర్లు హెచ్చరించారు. గాజాపై పదాతి దాడులకు ఇజ్రాయిల్ సిద్ధమైనట్లైతే ముందస్తు చర్యలు తీసుకోక తప్పదని ఇరాన్ హెచ్చరించింది. దానిపై ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రధాని బెంజమిన్ నెతన్యాహు మాట్లాడుతూ, ఇరాన్, హిజ్బుల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు. "ఉత్తర ప్రాంతంలో మమ్మల్ని పరీక్షించవద్దు, గతంలో చేసిన తప్పునే చేయొద్దు, ఈనాడు మీరు చెల్లించే మూల్యం ఇంకా భారీగా వుంటుంది" అని హెచ్చరించారు.

2,800కు పెరిగిన పాలస్తీనా మృతులు.. మొత్తం మరణాలు 4 వేలు

గత రాత్రంతా గాజాపై బాంబుల వర్షం కురిపించినట్లు ఇజ్రాయిల్ రక్షణ బలగాలు (ఐడిఎఫ్) తెలిపాయి. 200కి పైగా హమస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ లక్ష్యాలపై దాడి జరిగిందని స్థానిక మీడియా తెలిపింది. 71మంది చనిపోయారు. పలువురు గాయపడ్డారు. మంగళవారం కూడా ఈ పరిస్థితి కొనసాగింది. దక్షిణ గాజాలో భారీగా దాడులు జరిగాయని పాలస్తీనియన్లు తెలిపారు. రఫా, ఖాన్ యూనిస్ నగరాల్లో ముమ్మరంగా దాడులు జరిగాయని, మృతుల వివరాలు వెంటనే అందలేదని చెప్పారు. తమవద్ద బందీలుగా వున్న 200మందినీ పరిస్థితులు అనుకూలించినప్పుడు విడుదల చేస్తామని హమస్ సోమవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. గత వారం రోజుల్లో ఇరువైపులా నాలుగు వేల మందికి పైగా మరణించారు.

వీరిలో పాలస్తీనా వైపు 2800మంది చనిపోయారు. ఇజ్రాయిల్ దూకుడు చర్యలను పలు దేశాలు, ప్రభుత్వాలు, ఎన్‌జిఓలు, ఐక్యరాజ్య సమితి సంస్థలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

గాజాలోకి ప్రవేశించాలన్నా, బయటకు రావాలన్నా మొత్తంగా ఏడు సరిహద్దు క్రాసింగ్‌లు వున్నాయి. 1993లో ఓస్లో ఒప్పందం నేపథ్యంలో ఈ క్రాసింగ్‌లను నిర్మించారు. 2000 నుండి వీటిని ఇజ్రాయిల్ అడపాదడపా మూసేస్తూ వుంది. తాజాగా ఘర్షణలు నెలకొన్న తరుణంలో మొత్తంగా అన్నింటినీ మూసివేసే వుంచింది. రఫా క్రాసింగ్స్ వద్ద పెద్ద సంఖ్యలో జనాలు వేచివున్నారు. ఎప్పుడు తెరిస్తే అప్పుడు ఈజిప్ట్‌లోకి వెళ్లడానికి సిద్ధంగా వున్నారు. గాజా ప్రజలకు సాయమందించేందుకు ఇజ్రాయిల్ అనుమతిస్తేనే తాము విదేశీయులకు సరిహద్దులు తెరుస్తామని ఈజిప్ట్ షరతు పెట్టింది.

పోలెండ్ ఎన్నికల్లో ప్రతిపక్ష నేత విజయం

- మూడు పార్టీల కూటమి నేతృత్వంలో ప్రభుత్వం?

డొనాల్డ్ టస్క్

వార్సా : పోలెండ్ ఎన్నికల్లో లిబరల్ ప్రతిపక్ష నేత డొనాల్డ్ టస్క్ అలయన్స్‌కు మెజారిటీ లభించింది. పాలక లా అండ్ జస్టిస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం చేసిన మూడు ప్రతిపక్ష పార్టీలు మెజారిటీ సీట్లను గెలుచుకున్నాయి. ఈ మూడు పార్టీలు కలిసి ఒక కూటమిగా ఇయికి మరింత అనుకూల కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నాయి. ఆదివారం జరిగిన పోలెండ్ ఎన్నికల తుది అధికార ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. మాజీ ప్రధాని డొనాల్డ్ టస్క్ నేతృత్వంలో తదుపరి ప్రభుత్వం త్వరలో ఏర్పడనుంది. తాజా ఎన్నికల ఫలితాలతో పోలెండ్ విదేశాంగ విధానంలో మార్పులు సంభవించే అవకాశం వుంది. పాలక లా అండ్ జస్టిస్ పార్టీకి 35.38శాతం ఓట్లు లభించాయి. కానీ, మెజారిటీకి అవసరమైనన్ని సీట్లు రాలేదు. 30.7శాతం ఓట్లతో రెండో స్థానంలో సివిక్ కొయిలేషన్ (కెఒ) వుంది. మధ్యే మితవాద పార్టీ థర్డ్ వే 14.4శాతం ఓట్లతో మూడో స్థానంలో వుంది. న్యూ లెఫ్ట్ పార్టీకి 8.61శాతం ఓట్లు లభించాయి. ఇక సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు కోసం ఈ మూడు పార్టీలు చర్చలు జరపాల్సి వుంది. పాలక పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రయత్నాలు చేసే అవకాశం వుండొచ్చు, కానీ జయవంతమయ్యే అవకాశాలు కనిపించడం లేదు. పాలక పార్టీతో కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేయగల అవకాశాలు వున్న ఫార్ రైట్ కాన్ఫెడరేషన్‌కు కేవలం 7.16శాతం ఓట్లే దక్కాయి.

స్వలింగ వివాహాలను ఆమోదించలేం

- అవసరమనుకుంటే పార్లమెంట్ చట్టం తేవచ్చు
- సుప్రీం ధర్మాసనం మెజార్టీ తీర్పులో వెల్లడి

న్యూఢిల్లీ : స్వలింగ సంపర్కుల సంబంధాలను గుర్తించినప్పటికీ, వారి మధ్య వివాహాలను ఆమోదించలేమని చీఫ్ జస్టిస్ డివై చంద్ర చూడ్ నేతృత్వంలోని అయిదుగురు సభ్యుల సుప్రీం కోర్టు రాజ్యంగ ధర్మాసనం 3-2 తేడాతో ఇచ్చిన తన మెజార్టీ తీర్పులో స్పష్టం చేసింది. అవసరమనుకుంటే పార్లమెంటు దీనిపై చర్చించి, చట్టం తెచ్చుకోవచ్చని చంద్రచూడ్‌తో సహా ముగ్గురు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. స్వలింగ సంపర్కమనేది కేవలం పట్టణ ప్రాంతాలకు లేదా కులీన వర్గాలకు మాత్రమే పరిమితమైన భావన కాదని ఐదుగురు న్యాయమూర్తులు అంగీకరించారు. ప్రత్యేక వివాహ చట్టంలో జోక్యం చేసుకోబోమని ధర్మాసనం పేర్కొంది. స్వలింగ వివాహాలను చట్టం కింద గుర్తించాలంటూ పిటిషనర్ల బందం వేసిన అభ్యర్థనను విచారించిన అనంతరం సుప్రీం ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది. స్వలింగ సంపర్కులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారానికి కేంద్రం ఒక కమిటీని వేయాలని జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. మే 3న కేబినెట్ సెక్రటరీ నేతత్వంలో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. దత్తత హక్కుకు సంబంధించిన అంశంపై ధర్మాసనంలో ఏకాభిప్రాయం లేదు. . ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ , జస్టిస్ ఎస్ కె కౌల్ స్వలింగ జంటలు దత్తత తీసుకునే హక్కును గుర్తించారు. మరోవైపు జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ హిమ కోహ్లీ భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. స్వలింగ సంపర్కులైన జంటలను గుర్తించేందుకు ఒక క్రమబద్ధీకరణ యంత్రాంగాన్ని రాజ్యాంగ అధికారులు రూపొందించాలని ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్, మరో న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ అభిప్రాయపడ్డారు.

సఫారీలకు డచ్ షాక్

నెదర్లాండ్స్ చేతిలో 38 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి • వన్డే ప్రపంచకప్‌లో మరో సంచలనం

ధర్మశాల: ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో మరో సంచలనం నమోదైంది. ఆస్ట్రేలియా, శ్రీలంకలపై గెలిచిన ఉత్సాహంలో ఉన్న సఫారీ జట్టుకు పసికూన నెదర్లాండ్స్ చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది. వర్షం కారణంగా 43ఓవర్లకు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ జట్టు 8వికెట్ల నష్టానికి 245పరుగులు చేయగా.. ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు 207పరుగులకే ఆలౌటైంది. దీంతో నెదర్లాండ్స్ జట్టు 38పరుగుల తేడాతో గెలిచి సంచలనానికి తెరలేపింది. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన ఈ పోరులో దక్షిణాఫ్రికా బౌలర్ల దెబ్బకు డచ్ టాపార్డర్ కూలినా.. లోయరార్డర్‌లో కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్(78నాటౌట్; 69బంతుల్లో 10ఫోర్లు, సిక్సర్) బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడాడు. తెలుగు కుర్రాడు తేజ నిడమానూరు 20 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. భారత సంతతికి చెందిన మరో ఆటగాడు ఆర్యన్ దత్ చివర్లో దూకుడుగా ఆడాడు. ఆర్యన్ దత్ 9 బంతుల్లో 3 సిక్సర్లు బాది 23 పరుగులతో అజేయంగా నిలిచాడు. గతంలో దక్షిణాఫ్రికాకు ప్రాతినిధ్యం వహించి, ప్రస్తుతం నెదర్లాండ్స్ తరపున ఆడుతున్న వాన్ డెర్ మెర్వ్ 19 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్ సహా 29 పరుగులతో రాణించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఎన్గిడి, యాన్సెన్, రబాడాకు రెండేసి, గెరాల్డ్ కోట్జీ, కేశవ్ మహరాజ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ఛేదనలో దక్షిణాఫ్రికా జట్టు 89పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ దశలో డేవిడ్ మిల్లర్(43), మహరాజ్(40నాటౌట్) రాణించారు. ఓ దశలో సఫారీ జట్టు 166పరుగులకే 9వికెట్లు కోల్పోయి భారీ ఓటమి అంచున నిలిచినా.. మహరాజ్ రాణించడంతో 200కు పైగా పరుగులు చేసింది. బీక్‌కు మూడు, మీకెర్మన్, మెర్వ్, లీడేకు రెండేసి వికెట్లు దక్కాయి. దీంతో నెదర్లాండ్స్ జట్టు వన్డే ప్రపంచకప్ చరిత్రలో మూడో విజయాన్ని నమోదు చేసుకుంది. 2003లో నమీబియాపై 64పరుగుల తేడాతో, 2007లో స్కాట్లాండ్‌పై 8వికెట్ల తేడాతో నెగ్గిన నెదర్లాండ్స్.. తాజాగా దక్షిణాఫ్రికాపై 38పరుగుల తేడాతో విజయాన్ని నమోదు చేసుకుంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఎడ్వర్డ్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు...

నెదర్లాండ్స్ ఇన్నింగ్స్: విక్రమ్‌జిత్ (సి)క్లాసెన్ (బి)రబడా 2, మ్యాక్స్ ఒడోడ్ (సి)డికాక్ (బి)జెన్సన్ 18, అకెర్మన్ (బి)కొట్‌జీ 13, లీడె (ఎల్‌బి)రబడా 2, ఎంగెబ్రెత్ (సి)జెన్సన్ (బి)ఎన్గిడి 19, తేజ నిడమానూరు (ఎల్‌బి)జెన్సన్ 20, ఎడ్వర్డ్స్ (నాటౌట్) 78, బెక్ (స్టంప్)డికాక్ (బి)మహరాజ్ 10, మెర్వ్ (సి)డికాక్ (బి)ఎన్గిడి 29, ఆర్యన్ డట్ (నాటౌట్) 23, అదనం 31. (43ఓవర్లలో 8వికెట్ల నష్టానికి) 245పరుగులు. **వికెట్ల పతనం:** 1/22, 2/24, 3/40, 4/50, 5/82, 6/112, 7/140, 8/204 బౌలింగ్: ఎన్గిడి 9-1-57-2, జెన్సన్ 8-1-27-2, రబడా 9-1-56-2, క్రొట్‌జీ 8-0-57-1, మహరాజ్ 9-0-38-1.

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: బవుమా (బి)మెర్వ్ 16, డికాక్ (సి)ఎడ్వర్డ్ (బి)అకెర్మన్ 20, డుస్సెన్ (సి)డట్ (బి)మెర్వ్ 4, మార్‌క్రమ్ (బి)మీకెరన్ 1, క్లాసెన్ (సి)విక్రమ్‌జిత్ సింగ్ (బి)బీక్ 28, డేవిడ్ మిల్లర్ (బి)బీక్ 43, జెన్సన్ (బి)మీకెర్మన్ 9, కొరెట్జీ (సి)ఎడ్వర్డ్ (బి)లీడే 22, మహరాజ్ (సి)ఎడ్వర్డ్స్ (బి)బీక్ 40, రబడా (సి)ఎంగెల్బ్రెర్ట్ (బి)లీడే 9, ఎన్గిడి (నాటౌట్) 7, అదనం 8 (42.5ఓవర్లలో) 207పరుగులకు ఆలౌట్. **వికెట్ల పతనం:** 1/36, 2/39, 3/42, 4/44, 5/89, 6/109, 7/145, 8/147, 9/166, 10/207 **బౌలింగ్:** డట్ 5-1-19-0, బీక్ 8.5-0-60-3, అకెర్మన్ 3-0-16-1, మీకెరన్ 9-0-40-2, మెర్వ్ 9-0-34-2, లీడే 8-0-36-2.

వన్డే ప్రపంచకప్‌లో నేడు..
న్యూజిలాండ్ × ఆఫ్ఘనిస్తాన్
(వేదిక: చెన్నై; మ.2.00గం॥లకు)

పాయింట్ల పట్టిక

వ.స.	దేశం	ఆ	గె	ఓ	పా	నె.ర.
1.	భారత్	3	3	0	6	+1.82
2.	న్యూజిలాండ్	3	3	0	6	+1.60
3.	దక్షిణాఫ్రికా	3	2	1	4	+1.07
4.	పాకిస్తాన్	3	2	1	4	-0.13
5.	ఇంగ్లండ్	3	1	3	2	-0.08
6.	ఆఫ్ఘనిస్తాన్	3	1	2	2	-0.65
7.	బంగ్లాదేశ్	3	1	2	2	-0.69
8.	నెదర్లాండ్స్	3	1	2	2	-0.72
9.	ఆస్ట్రేలియా	3	1	2	2	-0.73
10.	శ్రీలంక	3	0	3	0	-1.53

ఆ:ఆడినవి; గె:గెలుపు; ఓ:ఓటమి; పా:పాయింట్లు; నె.ర:నెట్‌రన్‌రేట్

సింధు, ఆకర్షి ముందుకు..

శ్రీకాంత్, లక్ష్యసేన్ ఔట్..

డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

ఓడెన్సె(డెన్మార్క్): డెన్మార్క్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో తొలిరోజు భారత్‌కు మిశ్రమ ఫలితాలు దక్కాయి. పురుషుల సింగిల్స్‌లో భారత్ పోరాటం ముగియగా.. మహిళల సింగిల్స్‌లో పివి సింధు, ఆకర్షి కశ్యప్ తొలిరౌండ్‌లో విజయం గెలిచారు. కిదాంబి శ్రీకాంత్ 19-21, 21-10, 16-21తో వెంగ్-హోంగ్-యంగ్(చైనా) చేతిలో పోరాడి ఓటమిపాలయ్యాడు. ఈ మ్యాచ్ సుమారు గంటా 14నిమిషాలసేపు సాగింది. మరో సింగిల్స్‌లో లక్ష్యసేన్ 16-21, 18-21తో వాంగ్‌ఛరోన్(థాయ్‌లాండ్) వరుససెట్లలో ఓడాడు. ఇక పురుషుల డబుల్స్ నుంచి చిరాగ్ శెట్టి-సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి వైదొలగడంతో సింగపూర్ జోడీకి వాకోవర్ లభించింది. పివి సింధు 21-14, 18-21, 21-10తో గ్రేట్ బ్రిటన్‌కు చెందిన గిల్మోర్‌పై చెమటోడ్చి నెగ్గింది. మరో సింగిల్స్‌లో ఆకర్షి కశ్యప్ 10-21 21-20, 21-12తో యొన్నే లీ(జర్మనీ) పై గెలిచింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68